నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

మంగళవారం 30 మే 2023

ఐకేపీ వివోఏల ముందస్తు అరెస్టులు



నవతెలంగాణ -మహాముత్తారం

మండలంలో ఐకెపి విఓఏలు తెలంగాణ ఐకెపి వివోఎలా ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో జరగనున్న మహాధర్నాకు బయలుదేరిన వివోఏలను సోమవారం మహముత్తరం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్బంగా మండల వివోఏల అధ్యక్షుడు జాడి వెంకటయ్య మాట్లాడుతూ గత 44 రోజులుగా మా సమస్యల కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా మాహా ధర్నాను విచ్చిన్నం చేయడానికి పోలీసులతో అరెస్టు చేయించడం సరైన సరైన పద్ధతి కాదని సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మెను ఉధతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు అంతటి రవి, పారి పెళ్లి పోశయ్య, సకినాల మల్లేష్, తోట్ల. రాజేష్, ముడవత్ రాజునాయక్. ,జాడి.తేజస్విని, మేడ మల్లేష్, ఉన్నారు.

పద్మశాలి సభ్యత్వ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

వరంగల్ జిల్లా పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో సోమవారం పద్మశాలి సభత్వ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్ 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, చేనేత సంఘాల అధ్యక్షులకు పద్మశాలి సభ్యత్వ నమోదు బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్ గారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పద్మశాలి బిడ్డ రూ.10/- చెల్లించి శాశ్వత సభ్యత్వం పొందాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కొడ్డినేటర్ వడ్నాల నరేంద్రర్, కార్యదర్శి గోరంట్ల రాజు, మార్కండేయ కాలనీ అధ్యక్షులు బూర రమేష్, చేనేత జేఏసీ నాయకులు కటకం విజయ్ కుమార్, చేనేత సంఘాల అధ్యక్షులు బూర వేణు, అడిగొప్పుల సంపత్, శామంతుల శంకర్ లింగం, యెలుగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చెల్లింపుల్లో జాప్యం

వరంగల్ జిల్లాలో రూ.109 కోట్లు పెండింగ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు జరిపినా నేటికీ రైతులకు రూ.109 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలో 196 ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిచినా, కేవలం 142 కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని కొనుగోళ్లు చేస్తున్నారు. మిగతా 54 కేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగానే ఉన్నాయి. 63,532 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఇప్పటి వరకు 54,219 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. మరో 9,313 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించాల్సి ఉంది. సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్నా ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపుల్లో ఆన్‌లైన్ ప్రక్రియలోనే తీవ్ర జాప్యం జరుగుతుండటం గమనార్హం.

వరంగల్ జిల్లాలో ఎండాకాలం సీజన్‌లో శనివారం వరకు 142 కేంద్రాల్లో 63,532 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్, ఎఫ్‌పీఓ, మెప్మాలకు చెందిన 196 కొనుగోలు కేంద్రాలను తెరిచినట్టు అధికారుల నివేదికలు చెబుతున్నాయి. ఐకేపీకి చెందిన 54 కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఇందులో 52 కేంద్రాలనే ప్రారంభించారు. వాటిలోనూ 47 కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. పీఏసీఎస్‌కు చెందిన 123 కేంద్రాలకు గాను 107 కేంద్రాలను మాత్రమే తెరిచారు. ఇందులో కేవలం 76 కేంద్రాల్లోనే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఎఫ్‌పీఓ 18 కొనుగోలు కేంద్రాలు తెరిచి వీటన్నింటిలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. మెప్మాకు చెందిన



ఒకే ఒక కేంద్రంలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.

చెల్లించాల్సింది.. రూ.109 కోట్లు

జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 63,532 మెట్రిక్ టన్నుల ధాన్యానికి రైతులకు రూ.130 కోట్లను చెల్లించాల్సి ఉంది. దాంట్లో ఇప్పటి వరకు కేవలం రూ.21.39 కోట్లు మాత్రమే చెల్లించారు. మరో రూ.109 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. ధాన్యాన్ని ఆయా కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించడంలోనూ తీవ్ర జాప్యం జరుగుతుంది.



లక్ష్య సాధనలో వెనుకంజ

ధాన్యం కొనుగోళ్ల లక్ష్య సాధనలో అధికార యంత్రాంగం వెనుకబడింది. జిల్లాలో 1.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నా, ఇప్పటి వరకు కేవలం 63,532 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. గత ఎండాకాలంలో 168 కొనుగోలు కేంద్రాల్లో 23,815 మంది రైతుల నుంచి 98,818 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.193.54 కోట్లను రైతులకు చెల్లించారు. ఈ ఎండాకాలంలో లక్ష్యంలో కేవలం 50 శాతం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం గమనార్హం. జూన్ నెల రెండో వారంలోపే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించే అవకాశముండటంతో జూన్ మొదటివారంలోపే కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో గతేడాది కొనుగోలు చేసిన మేరకు కూడా ఈ ఎండాకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేసే అవకాశం కనిపిం చడం లేదు. రైతుల కు చెల్లింపుల్లోనూ తీవ్ర జాప్యం జరగడంతో రైతు లు పెద్ద సంఖ్య లో ప్రయి వేటు వ్యాపారులకు ధాన్యాన్ని అమ్ముకుం టున్న పరిస్థితి ఉంది.

గంజాయి స్మగ్లర్ అరెస్ట్.. మరో ఇద్దరు పరార్

120 కిలోల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నిందితుడిని టాస్క్‌ఫోర్స్, ఆత్మకూరు పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ గంజాయి స్మగ్లర్ నుండి పోలీసులు రూ.24 లక్షల విలువైన 120 కిలోల గంజాయిని, ఒక కారు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారనాని పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథ్ తెలిపారు. ములుగు జిల్లా పందికుంటకు చెందిన చెక్క కుమారస్వామి (39) జీవనోపాధి కోసం కారును కొనుగోలు చేసి కిరాయిలకు నడిపించి డబ్బును సంపాదించేవాడని తెలిపారు. నిందితుడు కారు ద్వారా వచ్చే డబ్బు సరిపోకవడంతో సులభంగా సంపాదించే మార్గాలను అన్వేషించి గత 8 సంవత్సరాలుగా ఒడిషా రాష్ట్రంలోని కలిమెల ప్రాంతంలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి దానిని పెద్ద మొత్తానికి ఇతర రాష్ట్రాల్లో విక్రయించే వాడన్నారు. నిందితుడు పలుమార్లు ఒడిషా నుండి హైద్రాబాద్‌కు కూడా గంజాయిని కారులో తరలించారన్నారు. నిందితుడు గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడే సమయంలో పలుమార్లు పోలీసులకు చిక్కడంతో పోలీసులు నిందితుడిని జైలుకు తరలించారన్నారు. నిందితుడు మహారాష్ట్రలోని పూణెలోని ఎర్రవాడ జైలులో 30 నెలలపాటు జైలు శిక్ష అనుభవించాడన్నారు. జైలు నుండి విడుదలయ్యాక కూడా మళ్లీ గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడ్డాడన్నారు. ఆదివారం ప్రస్తుతం పరారీలో వున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన గణేష్ ఎలియాస్ గన్ను వద్ద 120 కిలోల గంజాయిని కొనుగోలు చేసి రెండు కిలోల చొప్పున వాటని ప్యాకెట్ల రూపంలో భద్రపరిచి మరో నిందితుడు



దుప్పటి మోహన్ ఎలియాస్ చింటూ సహకారంతో గంజాయిని ఏటూర్‌నాగారం, వరంగల్, హైద్రాబాద్‌కు తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఆత్మకూరు పోలీసులతో కలిసి కటాక్షాపూర్ చెరువు ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న కారును ఆపి తనిఖీ చేస్తుండగా కారు డ్రైవర్ దుప్పటి మోహన్ తప్పించుకోగా, ప్రధాన నిందితుడు చెక్కు కుమారస్వామిని తప్పించుకునే క్రమంలో తనిఖీ చేయగా 120 కిలోల గంజాయి లభించిందన్నారు. కుమారస్వామిపై గతంలో మహబూబాబాద్, ములుగు జిల్లాలతోపాటు మహారాష్ట్రలో పలు కేసులు నమోదై వున్నట్లు తెలిపారు. ఈ స్మగ్లర్‌ను పట్టుకోవడంలో ప్రతిభ కనపిరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసిపి జితేందర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాసరావు, జనార్ధన్‌రెడ్డి, ఎస్సైలు శరత్‌కుమార్, లవణ్‌కుమార్, నిస్సార్ పాషా, ఏఏఓ సాల్మన్, హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, స్వర్ణలత, కానిస్టేబుళ్లు సురేష్, ప్రభాకర్, మహ్మద్ పాషా, శ్యాం, కరుణాకర్, రాజు, శ్రావణ్‌కుమార్, నాగరాజులను పోలీసు కమిషనర్ అభినందించారు.



కొనుగోలు కేంద్రాల్లో విచ్చలవిడి దోపిడీ

న్యాయం చేయాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలకేంద్రంలోని ఎర్ర చెరువు వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకుల ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు 5 నుంచి 10 కిలోల మేర వడ్లను తరుగు పేరుతో అదనంగా రైతుల నుంచి దండుకుంటున్నారు. తాజాగా సోమవారం మండల కేంద్రానికి చెందిన రైతు అల్లం జగ్గయ్య తన పొలం నుండి 200 బస్తాలు ధాన్యం తీసుకొని రాగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ధాన్యాన్ని తూకం నిర్వహించి బస్తాల్లో నింపారు. ప్రతి బస్తాలో 38 కిలోల ధాన్యం నింపినట్టు రైతుకు తెలిపారు. ఇందులో రెండు కిలోలు ప్రతి బస్తాకు తరుగు పోను 36 కిలో లుగా అన్ని బస్తాలకు లెక్క కడతామని తెలపడంతో అనుమానం వచ్చిన రైతు ధాన్యం కొనుగోలు కేంద్రానికి డిజిటల్ కాంటా తీసుకువచ్చి మళ్ళీ తూకం చే యడంతో ప్రతి బస్తా 40 నుండి 42 కిలోలు తూకం కావడంతో కొనుగోలు కేం ద్రాల నిర్వాహకులు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మండలంలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైస్ మిల్లుల యజమానులతో కుమ్మక్కై దోపిడీ చేస్తున్నారంటూ అనుమానం వ్యక్తం చేస్తూ తరచూ రైతులు ఆందోళన చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలంటే 17 శాతం తేమ ఉండాలి. మట్టి, రాళ్ల బెడ్డలు, చెడిపోయిన, రంగుమారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం అంటూ సాకులు చూపుతూ నాణ్యత ఉన్నా తరుగు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు వ్యవసాయ సహకార సంఘం సీఈవో రాజబాబును వివరణ కోరగా ఇన్చార్జి జెడ్పి సీఈవో రఘువరన్ బొమ్మాపూర్, అన్నారం, పల్గుల, ఎడపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలిం చాలని రైతులకు న్యాయం జరిగేలా ధాన్యాన్ని మళ్ళీ తూకం వేయాలని ఆదేశించారు. ఈ విషయంపై రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు.

రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు : డిప్యూటీ జెడ్పీ సీఈఓ

దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని డిప్యూటీ జెడ్పీ సిఈవో మండల ప్రత్యేక అధికారి రఘురావన్ అన్నారు మండ లంలోని ఎర్రచెరువుఅన్నారు మండలంలోని ఎర్ర చెరువు బొమ్మపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ఎర్ర చెరువు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకంలో మోసం జరిగిందని, రైతుల ఫిర్యా దు మేరకు సందర్శించి మళ్ళీ తూకం వేసి రైతులకు న్యాయం చేయాలని ఆదేశిం చారు. సహకార బ్యాంకు సీఈవో రాజబాబు సర్పంచి భర్త మందరగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఓడేటి రవీందర్ రెడ్డి ఉన్నారు.

కార్మిక సంక్షేమం కోసమే కార్మిక మాసోత్సవం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ- హనుమకొండ

జిల్లాలోని కార్మిక సంక్షేమం కోసమే కార్మిక మాస ఉత్సవం నిర్వహిస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.కార్మిక సంక్షేమ మసోత్సవంలో భాగంగా సోమవారం లేబర్ అడ్డాలను సందర్శించి కార్మికులతో కలిసి అల్పాహారం చేస్తూ వారి సమస్యలపై దాస్యం చర్చించారు ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కార్మికుల సంక్షేమం కోసం మే నెల మాసం మొత్తం కార్మికుల కోసం కార్మిక సంక్షేమ మసోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందని ,మసోత్సవాలలో కార్మికుల ఐక్యత వారి ఆర్థిక,ఆరోగ్య అభివద్ధి కోసం కషి చేస్తూ పలు రకాల వినుత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్రానికి దిక్సూచిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఉందని తెలిపారు.. సంఘటిత మరియు అసంఘటిత కార్మికుల ఐక్యతే ధ్యేయంగా కార్మిక సంక్షేమ మహెూత్సవం ఏర్పాటు చేసుకుంటున్నామని కార్మికుల అభివద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం కషి చేస్తోందని తెలిపారు.. ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు పై అవగాహన కల్పించి కార్డులు ఇప్పించాలేని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకునేలా



చొరవ చూపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 31 వ తారీకు కార్మిక యుద్ధభేరిని నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రివర్యులు హరీష్ రావు కార్మికులందరూ ఏకమై కార్మిక యుద్ధభేరిని విజయవంతం చేయాలని కోరారుకార్మికులారా ఏకంకండి కోల్పోయిన హక్కులను సాధించుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూల మార్కెట్, డబ్బాల్ లేబర్ అడ్డ, కుమార్ పల్లి మార్కెట్, లస్కర్ బజార్ లేబర్ అడ్డ, కాజీపేట ఆటో అడ్డ, కడిపికొండ ఫ్లైఓవర్ ఆటో అడ్డలను సందర్శించారు.



లారీలకోసం ఎదురు చూపులు చూస్తున్న రైతులు

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రతిరోజు ప్రతినిత్యం ధాన్యం లారీల కోసం రైతులు ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి నెలకొందని సీపీఐ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. సోమవారం మండలంలోని చల్వాయి గ్రామంలో ధాన్యం సేకరణ కేంద్రాలను సిపిఐ బందం పరిశీలించింది. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ధాన్యం ఆరబోసుకునేందుకు స్థలం లేక రైతులు జాతీయ రహదారి వెంట ఆరబోసుకుని కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామానికి ధాన్యం ఆరబోసుకునేందుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని అన్నారు. వర్షాకాలం ధాన్యంలో ఏలాంటి కోత విధించని మిల్లు యాజమాన్యం ఇప్పుడు ఎందుకు కోతలు విధిస్తున్నారని ప్రశ్నించారు. బస్తా కి రెండు నుండి 6 కిలోల వరకు కోత విధిస్తున్నారని రైతులు గగ్గులు పెడుతున్నారని అన్నారు. ఆరుగాలం కష్టపడుతున్న రైతాంగానికి, చివరికి లారీలు రాక కొనుగోలు కేంద్రం లోనే ధాన్యం బస్తాలతోనే పడిగాపులు పడవలసిన పరిస్థితి ఉంది అన్నారు,రైతు ప్రభుత్వం మాది అనే పాలకులకు, లారీలు సమకూర్చాలనే ఆలోచన ఎందుకు లేదని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ఈ సమస్య కనిపించడం లేదా అని అన్నారు, గతంలోనే తూకాలు వేయక, వేసినా లారీలు సప్లైచేయక ,వర్షాలకు ధాన్యం బస్తాలు తడిసి రైతులు చాలా నష్టపోయారు అన్నారు,మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలకు లారీలు సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిపిఐ నాయకులు,వడి సారయ్య, అట్లూరి శ్రీనివాసరావు,కొండ కుమార్,అలుగం సమ్మయ్య,పుల్లూరి సమ్మక్క,కొమురమ్మ,సంపత్, పెద్దాపురం ఓదెలు, పెద్ది శంకం పాల్గొన్నారు.

హెల్త్ హబ్‌గా భూపాలపల్లి

వైద్యులు అందుబాటులో అన్ని రకాల వైద్యులు
ప్రభుత్వ దవాఖానలపై నమ్మకం కలిగించేలా వైద్యం అందించాలి
ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కేంద్రం హెల్త్ హబ్ గా మారిందని, వంద పడకల ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యులు అందుబాటులో ఉన్నారని ప్రభుత్వ దావకానులపై నమ్మకం కలిగించేలా వైద్యం అందించాలని ఇదే సమయంలో ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ దవాఖానలో నూతనంగా రూ.54లక్షలతో నవ జాత శిశువుల సెంటర్ 1.25కోట్లతో తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ను ప్రారంభించారు. అనంతరం దవాఖానలో వార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీల వార్డులో పర్యటించి వారితో మాట్లాడారు.. ప్రభుత్వం పరమైన సేవలు అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు కేసీఆర్ కిట్ అందజేశారు. దవాఖానలో డెలివరికి వచ్చిన వారికి వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. రోగులకు అందిస్తున్న ఆహారం పట్ల నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దవాఖానలో పూర్తి స్థాయిలో వైద్యులు రావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. నూతనంగా 23మంది అన్ని రకాల వైద్యులు అందుబాటులో ఉన్నారని, పూర్తి స్థాయిలో వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. అన్ని రకాల సదుపాయాలు ఉన్నందున రోగి అత్యవసర పరిస్థితుల్లో తప్పా పై దవాఖానలకు పంపించవద్దని ఆదేశించారు. రోగిలో ఆత్మస్థైర్యం, నమ్మకం నింపేలా వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రసవాలు శాతం తక్కువ ఉండటం పట్ల అసహనం వ్యక్తం చేశారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ ,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ హరీష్ రావు వైద్య రంగంలో తెలంగాణ అగ్రగామిగా ఉండేలా ఎంతో అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాని వివరించారు. దవాఖానకు కావాల్సిన పరికరాలు ,మిషనరీల అవసరాలకు అనుగుణంగా నివేదికలు అందిస్తే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామాల్లో కూడా ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఏర్పడేలా చికిత్స అందించాలన్నారు.చిన్న గ్రామంగా ఉన్న భూపాలపల్లి నేడు జిల్లా గా ఏర్పడి కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో వైద్య సేవ అందిస్తున్నామన్నారు.పేదలకు ఉచితంగా ప్రమాణాలతో కూడిన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పాథాలజీ,ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ,ఫిజియాలజీ,పీడియాట్రిక్, అనస్థీషియా, గైనకాలజీ డాక్టర్లు అందుబాటులో ఉన్నారని కావున జిల్లా ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంద పడకల ఆసుపత్రి సూపరింటెంట్ జీడి తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు వైస్ చైర్మన్ కొత్త హరిబాబు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు సమ్మయ్య, సంపత్ మౌనిక, రేణుక, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, వైద్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



రేలా విజయ్‌కి లెజెండరీ అవార్డు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన జానపద కవి గాయ కుడు రేలా విజయ్ లెజెండరీ అవార్డు అందుకున్నారు.ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారు నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమంలో రేలా విజయ్ సామాజిక చైతన్య గీతాలు జానపద గీతాలు రచనలు సేవా రంగంలో సామాజిక చైతన్య గీతాలతో ప్రజల్లో మమేకమవుతు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ప్రతిభను గుర్తించి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ లెజెండరీ అవార్డు ప్రకటించింది.లెజెండరీ అవార్డు శక్తి భోగదాస్ పీఠాధిపతుల తమిళనాడు వారిచే అందుకున్నారు.ఈ సందర్భంగా సహచర కవులు కళాకారులు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు స్నేహితులు విజయ్ ని అభినందించారు.



కరకట్ట నిర్మాణం కొరకు భూసేకరణ సర్వే

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని దొంగలొర్రె మార్కెట్ గోదాముల నుండి మంగపేట గోదావరి పుష్కరఘాట్ మూలమలుపు వరకు 350 కోట్లతో నిర్మించనున్న కరకట్ట కోసం రెవిన్యూ అధికారులు ఆర్ఐ కుమారస్వామి, సర్వేయర్ షేక్ సఫియా, ఐబీ అధికారులు డీఈ రవికుమార్, ఏఈ వలిం మహ్మద్ శనివారం నుండి భూసేకరణ (లాండ్ అక్విజేషన్) సర్వే చేపట్టారు. కరకట్ట నిర్మాణంలో భాగంగా సుమారు 50 నుండి 60 ఎకరాల భూమి అవసరమున్నందున గోదావరి తీరంలోని రైతులకు చెందిన భూములను సర్వే నిర్వహిస్తున్న అధికారులు తెలిపారు. 2015 నుండి గోదావరి వరదలకు కొట్టుకుపోయిన రైతులకు చెందిన పట్టా, అసైన్డ్ భూములతో పాటు, ప్రభుత్వ భూముల వివరాలను సేకరిస్తూ సర్వే నిర్వహిస్తున్నారు. ప్రతి యేటా గోదావరి వరదలకు మండల కేంద్రంలోని గోదావరి తీర ప్రాంతంలో రైతులకు చెందిన విలువైన మెట్ట భూములు గోదావరి కోతకు గురై సుమారు 150 ఎకరాల వరకు గోదావరిలో కలిసిపోయినట్లు బాదిత రైతులు ప్రజాప్రతినిధులకు అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నారు. దీంతో గోదావరి కోత ప్రాంతాలను బీఆర్ఎస్ మంత్రులు, ములుగు ఎమ్మెల్యే సీతక్క, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ ల ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి 54.9 కోట్లతో సుమారు 2.5 కిలోమీటర్ల మేరకు గోదావరి కోత ప్రాంతంలో కరకట్టలను నిర్మిస్తామని గత ఏడాది అసెంబ్లీలో ప్రకటించడంతో పాటు కరకట్ట నిర్మాణానికి సంబంధించి టెండర్లు సైతం నిర్వహించడంతో హర్ష కన్స్ట్రక్షన్స్ నిర్మాణ పనులను పొందారు. త్వరలోనే పనులు చేపట్టేందుకు గాను రెవిన్యూ, ఐబీ అధికారులు సర్వే పనులు ముమ్మరం చేశారు. త్వరలోనే కరకట్ట పనులు ప్రారంభం కానుండడంతో రైతులు, గోదావరి ముంపు ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

ఎకరాకు రూ.25 వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలి

మాజీ మంత్రి, టీపీసీసీ సభ్యులు పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

ఇటీవల అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల నష్ట పరిహారాన్ని అందించాలని మాజీ మంత్రి, టిపిసిసి సభ్యులు పొన్నాల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నియోజకజవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పంట రుణాలను మాఫీ చేయడంతో పాటు వచ్చే ఖరీఫ్ కోసం సన్నద్ధం అవతున్నందున వెంటనే పరిహారాన్ని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతును రాజు చేస్తానంటున్న ముఖ్యమంత్రి కేసిఆర్ రైతును రైతులా ఆనందంగా బతకనిస్తే చాలునని అన్నారు. 9 సంవత్సరాల బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల హయాంలో రైతులతో పాటు ప్రజలు చాలా నష్టపోయారన్నారు. ప్రకృతి వైపరిత్యాలతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, కళ్ళాల వద్దనే రోజుల తరబడి పడిగాపులు పడుతున్నా ధాన్యానికి సరైన ధర లేదని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు కూడా సకాలంలో ఇవ్వడం లేదని ఆరోపించారు. తరుగు, తేమ పేరుతో మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. పంట నష్టాన్ని సరైన పద్ధతిలో అంచనా వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గంలో చేసిన పంట నష్టం అంచానా వివరాలను ఆయన వివరించారు. జనగామ మండలంలో 9200 మంది రైతులకు చెందిన 13 వేల ఎకరాల్లో, నర్మెట మండలంలో 5200 మంది రైతుల 10 వేల ఎకరాల్లో, తరిగొప్పులలో 1020 మంది రైతుల 3వేల ఎకరాల్లో, బచ్చన్నపేట మండలంలోని 5890 మంది రైతులకు చెందిన 30 వేల ఎకరాల్లో, చేర్యాలలో 30 వేల ఎకరాల్లో, కొమురవెల్లి మండలంలోనిన 1293 మంది రైతులకు చెందిన 3 వేల ఎకరాల్లో పంట తీవ్రంగా నష్టపోయిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌లు దొందూ దొందేనని



పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలిస్తానన్న మోడీ, ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం అన్న కేసిఆర్ 9 సంవత్సరాల్లో ఎన్ని ఉద్యోగాలిచ్చారో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యూత్ డిక్లరేషన్ పేరుతో 16-35 సంవత్సరాల యువతకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించి బహుమతులను అందజేయనున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతోనే అప్పటి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించారని, సాంకేతిక విద్యను అందించేందుకు కంప్యూటర్ విద్యను ప్రోత్సహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మన్‌సాన్‌పల్లి లింగజీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, మండల పార్టీ అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, మీడియా ఇంచార్జి, యూత్ పట్టణ అధ్యక్షులు మాజిద్, నాయకులు బడికె కృష్ణ స్వామి, కట్ట కృష్ణ, కాముని శ్రీనివాస్, పలువురు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పెరుగు డబ్బాలో నాటు సారా సరఫరా !

చాకచక్యంగా పట్టుకున్న భూపాలపల్లి పోలీసులు

నవతెలంగాణ-భూపాలపల్లి



ఎవరికీ అనుమానం రాకుండా నాటు సారాను పెరుగు డబ్బాలో తరలిస్తూ సోమవారం ఓ వ్యక్తి భూపాలపల్లి పోలీసులకు పట్టుబడ్డాడు. భూపాలపల్లి సీఐ రాంనర్సిం హారెడ్డి వివరాలను వెల్లడించారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి జంగేడు- వేషాల పల్లి రోడ్డు వద్ద భూపాలపల్లి పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. భూపాలపల్లి మండలం పెద్దకుంట పల్లి గ్రామానికి చెందిన ఆజ్మీర సుధాకర్ అనే వ్యక్తి నెంబర్ ప్లేట్ లేని వాహనంతో అనుమానస్పం దంగా కనిపించాడు. ఆ వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద 10 లీటర్ల గుడుంబా లభ్యమైంది. పెరుగు డబ్బాలో ప్లాస్టిక్ కవర్ పెట్టి గుడుం బాబాను సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. ఎవరైనా గుడుంబా అమ్మినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తయారీ, అమ్మకం దారులు తమ పద్ధతిని మార్చుకోవాలని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం వడ్డెర కాలనీ, చెరుపల్లి గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు మంగపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నరేష్ తెలిపారు. ఆయా గ్రామాల్లో 93 మందికి సాదారణ పరీక్షలు, 19మంది జ్వర పీడితులకు పరీక్షలు మరో 19 మందికి దగ్గు, జలుబు బాదితులకు పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు తెలిపారు. ప్రజలు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని వేడి, ఈదురు గాలుల నుండి రక్షించుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని వైద్యుడు నరేష్ ప్రజలకు అవగాహన కల్పించారు. శిభిరంలో వైద్యులు చైతన్య, స్వప్నిత, కమ్యూనిటీ హెల్త్ అధికారి సత్యవతి, హెల్త్ ఎడ్యుకేటర్ ఖాదర్ అబ్బాస్, హెల్త్ విజిటర్ రాంబాయి, ఏఎన్ఎంలు మమత, రమాదేవి, ఆశలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలో విద్యుత్ షాక్తో దుక్కిటెద్దు మత్యువాత పడింది. గ్రామానికి చెందిన రాంనేని రవిందర్ కు చెందిన దుక్కిటెద్దు రోజు మాదిరిగా ఉదయం మేతకు వెళ్లింది. ఈ క్రమంలో గ్రామ శివారులోకి మేత మేసుకుంటూ వెళ్లగా తెగి పడిన విద్యుత్ తీగకు తగిలింది. దీంతో దుక్కిటెద్దు అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ సుమారు 50 వేలు ఉంటుందని, నష్టపరిహారం అందించి తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

ప్రగతిని చాటేలా ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణ

తెలంగాణ రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి

నవతెలంగాణ-భూపాలపల్లి/ములుగు







ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో సాధించిన ప్రగతి చాటే విధంగా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకల నిర్వహించాలని రాష్ట్ర బీఎస్ శాంతి కుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ... జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రాష్ట్ర దశాబ్ది వేడుకల మన ప్రగతి చాటేలా విధంగా ఘనంగా నిర్వహించాలని అన్నారు. రైతు దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. జూన్ 8న ఊరురా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పెద్ద చెరువు వద్ద బతుకమ్మ, బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్ట మైసమ్మ పూజ, భోజనాలు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు కావద్దని అన్నారు. విద్యుత్ రంగంలో గత పరిస్థితి నేడు సాధించిన ప్రగతి తెలియజేస్తు నాడు నేడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలిస్ ఆధ్వర్యంలో సురక్షా దివాస్, తెలంగాణ రన్ నిర్వహించాలని అన్నారు. జూన్ 9న సంక్షేమ సంబురాలు సందర్భంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ, బీసి కులవత్తుల ఆర్థిక సహాయం ప్రారంభించాలని అన్నారు. బీసి కులవత్తుల ఆర్థిక సహాయం పై క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ప్రకారం లబ్దిదారుల ఎంపిక చేసి జూన్ 9న ప్రారంభించాలని అన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ దినోత్సవం నాడు కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రారంభించాలని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సన్మానం చేయాలని, సఫాయిన్న సలాం అన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. మిషన్ భగీరథ కింద ఇంటింటి త్రాగునీటి సరఫరా, గిరిజనోత్సవం, పెరిగిన పచ్చదనం, విద్యాశాఖ లో సాధించిన ప్రగతి పక్కాగా తెలియజేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జూన్ 2న ఉదయం అంబేద్కర్ స్టేడియంలో అవతరణ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో 45 రైతు వేదికలను జిల్లా స్థాయి అధికారులు పరిశీలించారని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. జూన్ 3న రైతు దినోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. జూన్ 8న ఊరురా చెరువుల పండుగ నిర్వహణ కోసం జిల్లాలో ఉన్న 241 గ్రామ పంచాయతీ లలో చెరువులను ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఎంపిక చేస్తామని, అక్కడ బతుకమ్మ, బోనాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అదనపు కలెక్టర్ దివాకర, ఎస్పీ సురేందర్ రెడ్డి, ఏసి ఉమా శంకర్ ప్రసాద్, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి డిఆర్డిఓ పురుషోత్తం, డిపిఆర్ఓ శ్రీధర్, బిసి సంక్షేమ అధికారి శైలజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్ , ఉద్యానవన అధికారి సంజీవరావు, డిపిఓ ఆశాలత, సిపిఓ శామ్యూల్, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి దేవరాజన్ , మునిసిపల్ కమిషనర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వైభవోపేతంగా దశాబ్ది వేడుకలు : జిల్లా కలెక్టర్

పండుగ వాతావరణంలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య , ఐటీడీఏ పీవో అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎఫ్ఓ రాహుల్ జదేవ్, ఓఎస్డి అశోక్ కుమార్, ఇరిగేషన్ సిఈ విజయభాస్కరరావు, డిఆర్ఓ కే రమాదేవిలతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో 1000 మందితో కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు, కేసిఆర్ కిట్లు లబ్దిదారులను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేస్తామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 89 సబ్ సెంటర్ ప్రారంభించుకున్నట్లు తెలిపారు. ఇటీవలే జిల్లా ఇంచార్జ్ మంత్రితో ఎఎంసి గోదాం, ఏటూరు నాగారంలో డైగ్నిస్టిక్ సెంటర్ ప్రారంభించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమ విజయవంతానకి ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. జిల్లాలో అన్ని శాఖల ద్వారా సాధించిన ప్రగతి వివరించేలా పకడ్బందీగా దశాబ్ది వేడుకలను నిర్వహిస్తామని అన్నారు. డిఎంహెచ్ఓ అప్పయ్య, జడ్పీ సీఈవో ప్రసన్న రాణి, జనరల్ మేనేజర్ ఇండస్ట్రీ జి శ్రీనివాస్, ఐటీడీఏ డిడి పోచం, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డిపిఓ వెంకయ్య, డీఏవో గౌస్ హైదర్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ టి రవి, డిసిఓ, సర్దార్ సింగ్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి,సిపిఓ ప్రకాష్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు సీతక్క, ధర్మారెడ్డి

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం మహమ్మద్ గౌస్ పల్లి లో సహ్యాద్రి స్టోన్ క్రషర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 48 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహన్ని సోమవారం ములుగు పరకాల శాసనసభ్యులు ధనసరి అనసూయ సీతక్క, చల్లా ధర్మారెడ్డి లు ఆవిష్కరించారు. అంతకుముందు అమ్మ దేవర నాగరాజు శర్మ వేద పండితులచే గణపతి పూజ,ప్రతిష్ట హావనం, పుష్పాలంకరణ, దాన్యది వ్యాపం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్‌లు, గోల్కొండ శైలజ సురేష్ మచ్చిక యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, నాయకులు, గ్రామస్తులు, హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ములుగు సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ తనిఖీ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో వివిధ విభాగాల వారీగా రికార్డ్స్ ను జిల్లా ఎస్పీ సోమవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎస్పీని సిబ్బంది గౌరవ వందనంతో ఆహ్వానించారు. తనిఖీ లో భాగంగా ఎస్పీ అన్ని రికార్డ్స్ పర్యవేక్షించారు. సిఐ విసిటర్స్ రికార్డు (సీఐ ని వివిధ సమస్యలతో సందర్శించిన వారి సంఖ్య వాటి పరిష్కారం), క్రైమ్ డైజెస్ట్ రికార్డ్స్ సీఐ ఆఫీస్ లోని ప్రభుత్వ ఆస్తి జిల్లాలో ఆయుధ లైసెన్స్ కలిగి ఉన్న వారి జాబితా రిజిస్టర్డ్ కేసుల సంఖ్య వాటి స్థితిగతులు పరిశీలించారు. అనంతరం సీఐతో ఎస్పి మాట్లాడుతూ క్రింది స్థాయి ఉద్యోగుల యొక్క పర్యవేక్షణ ఇంకా మెరుగ్గా చూడాలని సూచించారు. అదేవిధంగా రికార్డ్ మెయింటెనెన్స్ మెరుగుపరుచుకోవాలని అండర్ ట్రయల్ కేసుల వివరాలు సరిగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డిఎస్పి నలువాల రవీందర్, సిఐ ములుగు రంజిత్ కుమార్, ఎస్ఐ పవన్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

నవతెలంగాణ - ములుగు



ఎరువుల వ్యాపారులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ, విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. ములుగు మండలంలో మం డల వ్యవసాయ అధికారి ఎం సంతోష్ కలిసి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వరం గల్ యూనిట్ బృందం విత్తన విక్రయ కేంద్రాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. వ్యాపారులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదులు తప్పకుండా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు శ్రీనివాస్, గౌతంరెడ్డి, ఏఈవో రవికుమార్, వ్యాపారులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తప్పనిసరి

నవతెలంగాణ-మహాదేవపూర్

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తప్పనిసరి అనిమండలంలోని అంబటిపల్లి ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బంది సూచించారు. సోమవారం సూరారం గ్రామంలో 5 సంవత్సరాలలోపు పిల్లల ఆరోగ్య సమ్యలపట్ల అవగాహన కల్పించారు. ఉదయం 11గంటలలోపు పనులను ముగించుకోవాలన్నారు. నీరసంగా ఉన్నట్లు అయితే లీటర్ నీటిలో ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ ను కలుపుకొని తాగాలన్నారు. వడ దెబ్బ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు సలహాలు సూచనలు, ఇవ్వడం జరిగింది. గ్రామంలోని గర్భిణులను కలిసి వారి ఆరోగ్య స్థితి గతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎండీ మాశూక్ అలీ హెచ్‌యస్ కే సత్య నారాయణ హెచ్ఎ, కనక దుర్గ ఎయన్‌యం, శైలజ పాల్గొన్నారు.

పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలి

మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



రైతులు సుబిక్షంగా ఉండాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని అన్ససాన్ పల్లి గ్రామములో శ్రీ భూలక్ష్మి శ్రీ లక్ష్మి బొడ్రాయి పోచమ్మ తల్లుల వద్ద మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆనందాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీధర్ బాబు అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండెలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, మాజీ ఎంపిపి ఇస్నపు రవి, సర్పంచ్ జగన్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో ఆటల పోటీలు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలో మహిళలకు, పిల్లలకు 1000 క్వార్టర్ల ఏరియాలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి త్రో బాల్, షాట్ పుట్, 100 మీటర్ల రన్నింగ్, 50 మీటర్ల రన్నింగ్ నిర్వహించారు. 30న కృష్ణ కాలనీలో అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 9 గంటలకే త్రో బాల్, టగ్ ఆఫ్ వార్, బాంబ్ ఇన్ సిటీ, సేవా సమితి సభ్యులకు పరుగు పందెం, పిల్లలకు 100 మీటర్ల పరుగు పందెం, పురుషులకు 1600 మీటర్ల పరుగు పందెం, స్థానిక మహిళలకు 800 మీటర్ల పరుగు పందెం నిర్వహిస్తారని ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం ప్రకటనలో తెలిపారు.

రక్షణ లేని ఉత్పత్తి సంస్థకు, కార్మికులక్షు నష్టమే

కార్పొరేట్ జీఎం (సేఫ్టీ) కె గురవయ్య

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



రక్షణ లేని ఉత్పత్తి సంస్థకు, కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు నష్టదాయకమని కే. గురువయ్య జీఎం సేఫ్టీ (కార్పొరేట్) అన్నారు. సోమవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో ఏరియాలో అన్ని విభాగాల ఏజెంట్లు, మేనేజర్లతో సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. గనిలో రక్షణపై ముఖ్యంగా రోల్ ఆఫ్ ఏజెంట్, గని మేనేజర్ల ప్రాముఖ్యత అనే అంశంపై సమీక్ష నిర్వహించారు. రక్షణ అనేది ఇంటి నుండే మొదలవ్వాలని ద్విచక్ర వాహనదారులైతే హెల్మెట్ ధరించాలని, లైట్ మోటార్ వెహికల్ అయితే సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అనంతరం ఏరియాలోని యాక్సిడెంట్ రిపోర్ట్ గణాంకాలను పరిశీలించారు. విధులలో ప్రతి ఒక్కరూ ఎస్ ఓ పి, ఎస్ ఎం పి, స్వీయ రక్షణ పరికరాలను ధరించి ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏరియాలో ఆక్సిడెంట్ల సంఖ్యను తగ్గించి సంస్థకు మంచి పేరు తేవాలని అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఏఎస్ఓ జి ఎల్ ప్రసాద్, అన్ని గనుల ఏజెంట్లు, మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా దూలం కుమార్

నవతెలంగాణ-గణపురం



ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్య క్షుడిగా మండల కేంద్రానికి చెందిన దూలం కుమారస్వామి ని ఏకగ్రీవంగా ఎంపిక చేసి నట్లు జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ ప్రకటనలో తెలిపారు. ఆర్ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ కోసం నిరంతరం సేవ చేస్తున్న వారిని గుర్తించి జిల్లా పదవిలోకి తీసుకున్నట్లు తెలిపారు. మైలారం గ్రామానికి చెందిన దౌడ్ రమేష్ ను జిల్లా కోశాధికారిగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కూతురు రమణ, ప్రధాన కార్యదర్శి రాములు పాల్గొన్నారు.



ఆదర్శ గ్రామానికి పరిశుభ్రత....

మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో మనం మన పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమం ఒక నిరంతర యజ్ఞంలా కొనసాగుతుంది. సోమవారం20 వ రోజు దుబ్బగూడెం వెంకట్ రెడ్డి కిరాణం నుండి నల్లగుంట పోచమ్మ గుడి ముందు వరకు శుభ్రం కార్యక్రమం కొనసాగుతుంది.ఆదర్శ గ్రామంగా ఉండాలంటే మొదట సాధించాల్సింది పారిశుధ్యం మాత్రమే నని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఆదర్శ గ్రామానికి ఉండాల్సిన లక్షణాల్లో పరిశుభ్రత అతి ముఖ్యమైనదని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడంలోనే ఆరోగ్యం ఆధారపడి ఉందని అన్నారు. స్వచ్ఛమైన ఊరు పారిశుధ్యం, పచ్చదనంతో నిండి ఉంటుందని అన్నారు. గాలి,నీరు,నేల కాలుష్యానికి గురి కాకుండా స్వచ్ఛత,పరిశుభ్రతతో ఉండేవిధంగా పౌరులు బాధ్యత వహించాలని అన్నారు. డ్రైనేజీలో చెత్త వేయద్దని,డ్రైనేజీలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తగా ఉండాలని, అనేక వ్యాధులు దోమల వద్ధి,అపరిశుభ్రత వల్లనే అన్నారు.నల్లా నీరు వృధా పోనీయద్దని అన్నారు. నల్లాలు బిగించి వృధా నీటిని అరికట్టాలని అన్నారు. నల్లా లికేజీలు సరిచేసుకోవడం పౌరుల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,పారిశుధ్య కార్మికులు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయి ప్రతిష్టాపన విజయవంతం చేయాలి

తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్ రావు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామంలో వచ్చే నెల జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ హాజరై విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్ రావు అన్నారు. సోమవారం ఆయనన విలేకరులతో మాట్లాడుతూ 12 సోమవారం 9 గంటల నుండి యాగశాల అలంకరణ, సాయంత్రం 6:30 గంటలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 13 మంగళవారం ఉదయం7.00 గంటల నుండి నిత్య అనుష్టానములు, నిత్య పూజలు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 14 బుధవారం ఉదయం 5.00 గంటలకు ఊరు 'బలి' కార్యక్రమం, ప్రతిష్టపనకు సంబంధించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా కనుల పండుగ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గంగారం గ్రామంలోని మేధావులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామంలోని ప్రతి ఒక్కరు, గ్రామం నుండి బతుకుదెరువు కోసం, విధి నిర్వహణలో వేరే గ్రామాల్లో, పట్టణాలలో ఉన్న వారు కూడా వచ్చి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలతో గ్రామంలో ఐక్యమత్యం పెంపొందుతుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ అధ్యక్షులు మల్లెల నాగేశ్వరరావు, సీఎంమాజీ ఎంపీపీ శ్రీదేవి నరేష్, సర్పంచ్ నాగేశ్వరరావు,బెల్లంకొండ రోశయ్య, గడ్డం వెంకన్న, గౌరబోయిన రాజబాబు, బొచ్చు మోహన్ రావు,బ్లాగు శ్రీనివాస్, బాలయ్య, సత్యం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి'

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 36 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులు పరిష్కరించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ- ములుగు



ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గణేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు నుండి దరఖాస్తులు నేరుగా స్వీకరించారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. దరఖాస్తులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు. భూ సమస్య(24), పెన్షన్(4), డబుల్ బెడ్ రూమ్ (4), ఇతర దరఖాస్తులు(18) కలిపి మొత్తం (50) దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో డీపీఎం గోవింద్ చౌహాన్, డిప్యూటీ సర్వేర్ రాజ నరసయ్య, డిటిడిఏ దేశి రామ్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

తరుగుదల పేరుతో రైతుల వడ్లు కటింగ్ చేయడం సరికాదు

కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, తరుగు పేరు చెప్పి రైతుల వడ్లను కటింగ్ చేయడం సరికాదని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం భూపాలపల్లి మండలంలోని ఎస్ఎం కొత్తపల్లి గ్రామంలోని పీఏసీయస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత వారం, పది రోజుల నుండి వరి ధాన్యం పీఏసీయస్ కేంద్రాలకు వస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనడం లేదని అన్నారు. వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని చెప్పారు. తరుగుల పేరుతో రైతులను దోచుకుంటున్నారని అన్నారు. వర్షాకాలం సాగుకు సిద్ధం కావాల్సిన సమయంలో రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోలేక కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులకు అండగా ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయకుంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. అనంతరం రైతులు పొనగంటి బాపురావు, పలిత రవి, రవీందర్, నర్సయ్య లు మాట్లాడుతూ.. మేము ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 700 బస్తాలను అమ్మకానికి తీసుకురాగా, కాంటాలు పెట్టి 30 క్వింటాళ్ల వరకు వడ్లను కటింగ్ పేరుతో దోపిడీ చేశారని వాపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల రఘు, సీనియర్ నాయకుడు పోలినేని లింగారావు, నాయకులు కానుగంటి భిక్షపతి, చెప్పాల శ్రీనివాస్, తరాల రంజిత్, కర్ణకంటి అర్జయ్య, అంబటి రాజకొమురయ్య, యాస నర్సయ్య తదితరులు ఉన్నారు.



వీఓఏల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఐకేపి వీఓఏ లు చలో హైదరాబాద్ ప్రోగ్రామ్‌లో 43వ రోజు ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మెలో భాగంగా చలో హైదరాబాద్ ప్రోగ్రాంకు వెళ్లకుండా సోమవారం మహాదేవపూర్ ఎస్ఐ రాజ్‌కుమార్ ముందస్తు అరెస్ట్ చేశారు. వీఓఏల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెని ఉధృతం చేస్తామని వీఓఏలు హెచ్చరించారు. జయశంకర్ ఐకేపి వీఓఏల యూనియన్ నాయకులు చంద్రశేఖర్, ప్రమీల, సృజన్, అవినాష్, శ్రీశైలం, రాజమణి. తదితరులు పాల్గొన్నారు.

రెజ్లర్ల పై దాడిని ఖండించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రెజ్లర్లపై దాడిని ఖండించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆతుకూరి శ్రీకాంత్ కోరారు సోమ వారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ ని అరెస్టు చేయాలని మహిళా రెజ్లర్లు ఏప్రిల్ 17 నుంచి నిరసనలు చేస్తున్నారన్నారు. బీజేపీ ఎంపీలు బ్రిజ్‌భూషణ్ సింగ్, సందీప్ సింగ్ లపై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరవధికంగా నిరసన కార్యక మాలు కొనసాగిస్తున్నారన్నారు. శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లపై పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మూఢత్వాన్ని పెంపొందించే విధంగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారన్నారు. నేడు దేశంలో 30 లక్షల ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అయితే ఆ పోస్టులను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రయివేటు పరం చేస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందన్నారు. 2014లో అధికారంలోకి రాగానే ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువతను మోసం చేసిందన్నారు. ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక యువజన వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వం అధికారం నుండి వైదొలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డివైఎఫ్ఐ అధ్వర్యంలో అందరికి ఉపాధి కల్పించాలని, లౌకిక భారతదేశం కై దేశ సమైక్యతకై యువను చైతన్యం చేసి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హకీం, నవీన్, కవిత, రజిత, జ్ఞానేశ్వరి, స్రవంతి, సరిత, సునీత పాల్గొన్నారు.



ఆర్ఎంపి,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజేందర్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

తెలంగాణ ఆర్ఎంపి,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన చేపూరి రాజేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు నూతన జిల్లా చైర్మన్ చాగంటి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చేపూరి రాజేందర్ యాదవ్ ను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన రాజేందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులకు వైద్య మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించి నందుకు కమిటీకి, పదవికి న్యాయం చేస్తానన్నారు.

బల్దియా కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాలయం లో సోమవారం నూతన కమిషనర్ షేక్‌రిజ్వాన్ బాషాను 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్లో నెలకొన్న పలు సమస్యలపై చర్చించి అభివృద్ధిపై పలువిషయాలు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందించి నగర అభివృద్ధికి అందరి సహకారంతో ప్రాధాన్యత క్రమంగా పనులు పూర్తి చేసుకుందామన్నారు.

మెకానిక్ కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన 14వ డివిజన్ సుందరయ్య నగర్‌కు చెందిన మెకానిక్ రవి కుటుంబాన్ని సోమవారం జీబీఆర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో పరామర్శించి, రూ.18వేల విలువగల నిత్యవసర సామాగ్రి అందజేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గంద్రతి భాస్కర్ మాట్లాడుతూ మెకానిక్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న రవి మృతి బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి తమ వంతు సహాయంగా మిత్రుల సహకారంతో రూ.18వేల నిత్యవసర సామాగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సుందరయ్య నగర్ శాఖ అధ్యక్షుడు జంగం రాజు, నాయకులు గంద్రతి నవీన్, అంబిరి ప్రసాద్, మామిడాల లింగమూర్తి, ధూంపేటి వినయ్, అల్లం రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనే అంతిమ లక్ష్యం

ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంద కుమార్



నవతెలంగాణ-కాశిబుగ్గ

మాదిగ, మాదిగ ఉప కులాల ఆకాంక్ష ఐన ఎస్సీ వర్గీకరణసాధించుకోవడమే తమ అంతిమ లక్ష్యమని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంద కుమార్‌మాదిగ అన్నారు. జూన్ 4న హన్మకొండలో నిర్వహిస్తున్న మహాసభ కరపత్రాన్ని సోమవారం కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్‌లో మంద కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేసే విధంగా పోరాటాన్ని ఉధతం చేయాలని మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హన్మకొండ లోని ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం మైదానంలో జూన్4న జరిగే మహాసభకు మందకష్ణ మాదిగ హాజరవుతున్నం దున వరంగల్ జిల్లాలోని మాదిగ, ఉప కులాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బిట్రు మహేందర్, వరంగల్ తూర్పుకో-ఆర్డినేటర్ ఈర్లకుమార్, కందికట్ల విజయ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్, కో-కన్వీనర్ జన్ను మధుకర్, నాయకులు బిట్రు సుధాకర్, రవీందర్, రాజు, చిన్న, రమేష్, రాజు, దినేష్, నారాయణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు 'పింగిలి' అధ్యాపకుడు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

యూరప్‌లోని బల్గేరి అకాడమీ ఆఫ్ సైన్స్ సంస్థ ఆధ్వర్యంలో మే 29 నుండి జూన్ 2 వరకు నిర్వహించే అంతర్జాతీయ సదస్సుకు హనుమకొండ పింగిలి కళాశాలలోని రసాయనశాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యునిగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీనివాస్‌కు సంస్థ నుండి ఆహ్వానం అందిందని పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బత్తిని చంద్రమౌళి తెలిపారు. ఈ సదస్సులో బెల్ సోడా ఫీల్ టాక్సిన్ అనలాగ్గా శక్తివంతమైన యాంటీ క్యాన్సర్ ఏజెంట్లు" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నట్లు తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి రాష్ట్రఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అనుమతి మంజూరు చేసినట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశోధనలను పెంచే విధంగా కమిషనర్ సహాయపడుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. డాక్టర్ శ్రీనివాసును కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుభాషిని, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకృష్టారెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, కెమిస్ట్రీ అధ్యాపకులు రాజేశ్వరి, పల్లవి, జగదీష్ బోధనేతర సిబ్బంది అభినందించారు

అజర హాస్పిటల్స్‌కు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ మంజూరు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ ములుగు రోడ్డులోని అజర హాస్పిటల్స్‌కు ప్రభుత్వం నుండి ఉత్తర తెలంగాణ లోనే తొలి కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ అనుమతి లభించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖకు చెందిన మానవ అవయవ మార్పిడికమిటీ విభాగం చైర్మన్ అనుమతి మంజూరు సర్టిఫికేట్ జారీ చేశారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ప్రజలకు మొదటి సారిగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ వైద్యం అందుబాటులోకి వచ్చినట్లు అయింది. ఇప్పటికే పలు వైద్య విభాగాలలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ వస్తున్న అజర హాస్పిటల్స్ లో హైదరాబాద్‌కే పరిమితమైన కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ లాంటి అత్యాధునికమైన వైద్య సదుపాయం అందుబాటులోకి రావడం జరిగింది. ఈ సందర్భంగా అజర హాస్పిటల్స్ ఎండి.శివసుబ్రమణ్యం మాట్లాడుతూ తమ హాస్పిటల్స్‌కు కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ అనుమతి రావడం ద్వారా ఈప్రాంత ప్రజలకు మరింత మెరుగైన అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి వచ్చినట్లు అయిందని తెలిపారు. ఈ సేవలను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెన్నారావుపేట బస్టాండ్ కూల్చివేత...




నవతెలంగాణ-చెన్నారావుపేట

రోడ్డువెడల్పు అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మాణ పనులను కొద్ది రోజుల క్రితం చేపట్టగా ఆర్‌అండ్‌బి అధికారుల కు సమాచారం లేకుండానే 60 ఏళ్ల పైబడిన బస్టాండ్‌ను కూల్చివేసిన ఘటన నెలకొంది. సోమవారం మండల కేంద్రంలోని శిథిల వ్యవస్థలో ఉన్న ఆర్టీసీ బస్టాండును ఆరు నెలల క్రితమే హెల్పింగ్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ పాత బస్టాండ్‌ను తొలగించి నూతనంగా బస్టాండ్‌ను నిర్మించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, పాలకవర్గం పక్షపాత వైఖరి అవలంబిస్తూ రోడ్డుకు అడ్డుగా ఉన్న ఇళ్లను కూల్చివేతలో అధికార పార్టీ నాయకులదే పై చేయిగా చూస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. అసలే ఎండాకాలం ఉండడానికి నీడ ఉండాల్సిన బస్టాండ్‌ను కూల్చివేసే అంత అవసరం ఏమున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా రోడ్డుకు అడ్డుగా ఉన్న ఇండ్లను బిల్డింగులను తీసివేయడంలో మామూలు చిరు వ్యాపారులను బెదిరిస్తూ రాజకీయ నాయకుల బిల్డింగులు ముట్టుకుందామంటే అదేనాయకులు జంకుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బస్టాండ్ కూల్చివేసిన వారిపై చర్యలు తప్పవు : ఆర్టీసీ డీఎం విజయమాధురి

ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే బస్టాండ్ పూల్చివేతపై స్థానిక సర్పంచిని అడిగమని ,ఆయన కాంట్రాక్టర్ కూల్చారని అని తెలిపారని అన్నారు. కాంట్రాక్టర్లు వివరణ అడగగా గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారమే కూల్చామని సమాధానం చెప్పారని ఆమె తెలిపారు. ఎవరైనా ఎంతటి ఉపేక్షించే లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి : సీపీఎం



నవతెలంగాణ-చెన్నారావుపేట

సీపీఎం ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెవాసులకు ఏడీఏ ద్వారా సర్వే నిర్వహించి వారికి పట్టాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి కామ్రేడ్ నమిండ్ల స్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో తహసిల్దార్ బన్సీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మండలంలో లింగగిరి గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 289లో 6నెలల క్రితం ఇల్లులేని ని రుపేదలు సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని ప్రభుత్వం తక్షణమే ఏడిఏచే పూర్తి సర్వే నిర్వహించి గుడిసెవాసులకు పట్టాలివ్వాలని కోరారు. ఈ సందర్భంగా మండల మహిళా కార్యదర్శి కామ్రేడ్ శారద మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి ఇతర వనరులు కలిగి స్థానికత లేకుండా దురాక్రమణలకు పాల్పడి ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించి అసైన్డ్ చేయించుకున్న వారి పట్టాలను రద్దుచేసి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేసి పట్టాలు ఇప్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కామ్రేడ్స్ చీకటి కవిత, కుక్కల సదయ్య, నాంపల్లి కవిత, నాంపల్లి కేశవులు, ఉమారాణి, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచస్థాయిలో వరంగల్‌ను తీర్చిదిద్దేందుకు సహకరించండి

పెట్టుబడులు పెట్టండి.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోండి

కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్



నవతెలంగాణ-హన్మకొండ

ప్రపంచస్థాయిలో వరంగల్‌ను తీర్చిదిద్దేందుకు సహకరించండని, అందుకోసం వరంగల్ అభివద్ధిలో భాగస్వాములుకండని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ కోరారు. అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో సోమవారం పులిరవి ఆధ్వర్యంలో దేవుల్లపెల్లి రమణ అధ్యక్షతన ప్రవాస భారతీయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ హాజరై మాట్లాడారు. ఓరుగల్లు నగరం ఐటీ, ఫార్మా, టెక్స్‌టైల్ రంగాలకు అనుకూలంగా ఉందని ఇప్పటికే 5 అంతర్జాతీయ, దేశీయ ఐటీ కంపెనీలు వరంగల్ కేంద్రంగా పనిచేస్తూ, స్థానిక విద్యార్థులకు ఉపాధి కల్పిస్తున్నాయని వివరించారు. దేశంలోనే అతిపెద్దదైన టెక్స్‌టైల్ పార్క్ వరంగల్ నగరంలో తెలంగాణ ప్రభుత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందని, పారిశ్రామికవెత్తలకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు కూడా అందిస్తోందని తెలిపారు. నగరానికి పెట్టుబడులు తీసుకరావడంలో, ఐటీ ఇతరసంస్థలను నెలకొల్పడంలో ఎన్ఆర్ఐల పాత్ర చాల కీలకమైందన్నారు.

వరంగల్ ఎన్ఆర్ఐ అసోసియేషన్ ఏర్పాటు చేస్తాం

భారతదేశం నుంచి ముఖ్యంగా వరంగల్ నుంచి ఇతర దేశాలకు వెళ్లిన అందరిని కలుపుకొని వరంగల్ ఎన్ఆర్ఐ అసోసియేషన్ ఏర్పాటు చేసేందుకు కషి చేస్తామని పులి రవి, దేవుల్లపెల్లి రమణలు అన్నారు. దేశ, విదేశాల్లో ఉన్నవారిని కలుపుకొని వరంగల్ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మాజీ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దామోదర్, సుధీర్, శ్రీనివాస్, భువన్, 50 మంది ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు.

వ్యక్తి ప్రాణాలు కాపాడిన హోంగార్డుకు సీపీ సత్కారం



నవతెలంగాణ-వరంగల్

సీపీఆర్ ప్రక్రియతో వ్యక్తి ప్రాణాలు కాపాడిన హోంగార్డును వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఘనంగా సత్కరించారు. ఆదివారం కాపువాడకు చెందిన రేషన్‌డీలర్ రాజు వరంగల్ నుండి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ములుగు జంక్షన్ వద్ద ఆయనకు గుండెపోటు రావడంతో ఛాతీని పట్టుకొని ద్విచక్రవాహనంపై నుండి రోడ్డు మీద పడిపోవడంతో అదే సమయంలో అక్కడ ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోంగార్డు వావిలాల స్వామిరాజు రోడ్డుపై గుండెనొప్పితో పడిపోయిన వ్యక్తినిరోడ్డు ప్రక్కకు తీసుకువెళ్లి సదరు వ్యక్తికి వచ్చిన లక్షణాలు గుండెపోటుగా గ్రహించి ఇటీవల పోలీసు కమిషనరేట్లో సీపీ ఆ ర్ పద్ధతిపై పొందిన శిక్షణను అనుసరించి క్రింద పడిపోయిన వ్యక్తిపై సీపీఆర్ పద్ధతిని ఛాతీపై అమలు చేయడంతో సదరు వ్యక్తి కాసేపటికి స్పృహలోకి వచ్చాడు. దీంతో ఆయనను వెంటనే ఆటోలో వరంగల్ ఎంజీఎంకు సకాలంలో తరలించడంతో రేషన్ డీలర్ రాజు ప్రాణపాయ స్థితి నుండి బయటపడటం జరిగిందన్నారు. ఒక వ్యక్తిని సీపీఆర్ ప్రక్రియతో ప్రాణాలు కాపాడినందుకుగాను సోమవారం నిట్ ప్రాంగణంలో ఏర్పాటు పోలీస్ అధికారులతో ఏర్పాటు సమావేశంలో హోంగార్డు స్వామి సీపీ ఘనంగా సత్కరించి నగదు బహుమతి అందజేశారు.

చిల్పూరు మండలంలోనిగార్లగడ్డతండా పరిధిలోని మల్లన్నగండి రిజర్వాయర్‌లో శనివారం రోజు గల్లంతైన యువకుడిని రక్షించేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో అక్కడి చేరుకున్న చెల్పూరు కానిస్టేబుల్ వీరన్న ధైర్యం చేసి యువకుడు మునిగిన చోట వీరన్న దూకి యువకుడు శేఖర్‌ను బయటకు తీసుక వచ్చాడనీ, కానీ అప్పటికే శేఖర్‌మృతి చెందాడు. నీటమునిగిన యువకుడుని కాపాడేందుకు ధైర్యం చేసిన కానిస్టేబుల్ వీరన్నను కూడా పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి నగదు రివార్డు అందజేసారు.

ఈ కార్యక్రమంలో క్రైం డీసీపీ మురళీధర్, సెంట్రల్, ఈస్ట్‌జోన్ డీసీపీలు అబ్దుల్‌బారీ, కరుణాకర్, అదనపు డీసీపీలు పుష్పా, సంజీవ్, సురేష్, కుమార్, ట్రైనీ ఐపిఎస్ అంకిత్, ఏసీపీ లు మధుసూ ధన్, రఘునందన్, సీపీ కార్యాలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

మోసం చేసే ప్లెక్సీలు, హోర్డింగ్‌లు తొలగించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మట్టెవాడ

విద్యార్థులను, తల్లిదండ్రులను బురిడీ కొట్టించే విధంగా నగరంలో ఏర్పాటు చేసిన కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫ్లెక్సీలను తొలగించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లాఅధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ నగర మంతా అసత్య ప్రచారంతో హోర్డింగులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల ఫ్లెక్సీలు తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని రంగసాయిపేటలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు కాన్వాసింగ్ పేరుతో గ్రామాల్లోని విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కాన్వాసింగ్ చేస్తున్నారనీ అమాయకులైన తల్లిదండ్రులను విద్యార్థులకు అరచేతిలో వైకుంఠం చూపిస్తూ బూటకపు మాటలతో ప్రలోభాలకు గురి చేస్తూ లక్షల్లో ఫీజులు గుంజాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు లేని వాటిని ఉన్నట్టు క్రియేట్ చేస్తూ కొన్ని పాఠశాలకు అనుమతులు లేకుండా నడుపుతూ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ పేరు మీద క్లాసులు నిర్వహిస్తున్నామని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అసత్య ప్రచారాలతో ఇష్టానుసారంగా గ్రామాల్లో పట్టణమంతా ఫ్లెక్సీలతో ప్రచారాన్ని విస్తరిస్తున్నారనీ అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు యాజమాన్యాలు వరంగల్ జిల్లాలోని పేద మధ్య తరగతి వారికి ఇంగ్లీష్ బోధన స్మార్ట్ క్లాసులని ఆశచూపి తమ విద్యాసంస్థలు మెరుగైన విద్యను అందిస్తున్నామని లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారనీ ఫీజుల నియంత్రణ చట్టం గాలికి వదిలేసి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని జలగల పట్టిపీడిస్తున్నారనీ అన్నారు. 2009 విద్య హక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద పిల్లలకు ఉచితంగా చదువు చెప్పాలని ప్రైవేట్ కార్పొరేటర్ స్కూళ్లకు సూచించిన కూడా విద్యా హక్కు చట్టాన్ని పట్టించుకోవడం లేదన్నారన్నారు. మండల విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శశికుమార్, సోహెల్, మామూన్, శానవన్, రామ్, సురేష్, అర్జున్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న 18 మంది అరెస్ట్



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తూ అక్రమంగా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్న 18మందిని అరెస్ట్ చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఆదివారం పోలీసులు తమదైన శైలిలో కొనసాగించిన స్టింగ్ ఆపరేషన్ అక్రమ గర్భ నిర్ధారణ పరీక్షలు చేయడమే కాకుండా గర్భస్రావాలు చేస్తున్న ముఠాను పట్టుకున్న నేపథ్యంలో సీపీ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్‌లోని పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో యథేచ్ఛగా లింగనిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయని, ఆయా ఆసుపత్రులపై పోలీసులకు పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో వాటి గుట్టురట్టు చేయాలన్న ఆలోచనతో పోలీసులు ఆయా ఆస్పత్రులపై నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు. పోలీసులు జరిపిన రహస్య విచారణలో లింగనిర్ధారణ ద్వారా గర్భస్రావాలు చేస్తున్న 18 మందిని ప్రత్యక్షంగా పట్టుకొని అరెస్టు చేసినట్లు సీపీ రంగనాథ్ పేర్కొన్నారు. వీరి నుంచి 18సెల్‌ఫోన్లు, రూ. 73 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లింగ నిర్ధారణ ద్వారా గర్భస్రావాలు చేస్తున్న లోటస్ ఆసుపత్రి యజమానితో పాటు వైద్యులను అరెస్టు చేశామని ఆయన తెలిపారు. నర్సంపేట కేంద్రంగా పెద్ద ఎత్తున ఈ భ్రుణహత్యల దందా జరుగుతోందన్నారు. ఆయుర్వేద వైద్యులు కూడా గర్భస్రావాలు చేస్తున్నారని తెలిపారు. ఈ చర్యలకు పాల్పడుతున్న వైద్యులు, సిబ్బంది అందరినీ పట్టుకుంటామని స్పష్టం చేశారు. గర్భస్రావాల కోసం ఒక్కొక్కరి నుంచి రూ.30 వేలు వసూలు చేస్తున్నట్లు తమ పరిశీలనలో తేలిందని సీపీ పేర్కొన్నారు. త్వరలోనే వైద్యశాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగుచర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు



నవతెలంగాణ-నర్సంపేట

ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు అన్నారు. సోమవారం మార్కెట్‌యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవేందర్ రావు మాట్లాడుతూ నెల రోజులుగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొచ్చినా కొనుగోలు చేయడం లేదన్నారు. ఒకవైపు వర్షాకాలం సమీపిస్తున్నందున ఎప్పుడువర్షం కురుస్తుందో తెలియని పరిస్థితిల్లో రైతులు తీవ్ర ఆందోళనకు గురైతున్నారన్నారు. రైతులు ఆరుగాలం చమటోడ్చి పండించిన దిగుబడులను కొనుగోలు చేయడం ఇంతటి నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయడానికి తగిన చర్యలు చేపట్టకపోతే రైతులచే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ఎలగంటి విజయ్ కుమార్, ముల్కల వినోద సాంబయ్య, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, మహిళ కాంగ్రెస్ పట్టణాధ్యక్షురాలు నూనె పద్మ, బ్లాక్‌కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు ఆడెపు రమా, రజిత, మేరుగు సాంబయ్య, ఎడ్ల ప్రతాప్ రెడ్డి, గాజులు రమేష్, ముత్తినేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మితిమీరుతున్న ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలు

నోటీసులు ఇవ్వకుండానే ఇంట్లోకి చేరి బెదిరింపులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

రెక్కడితే కానీ డొక్కాడని నిరుపేదలు ఆపద సమయాలలో ప్రైవేట్ ఫైనాన్స్‌లో తీసుకున్న అప్పులువారి పాలిట శాపంగా మారుతున్నాయి. ప్రైవేట్ ఫైనాన్స్‌ల వేధింపులు తాళలేక ఎంతోమంది ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. వీరిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా వారిలో మాత్రం ఎలాంటి మార్పు కనబడటం లేదు. ఇలాంటి సంఘటన సోమవారం గీసుకొండ మండలం కీర్తి నగర్‌లో చోటుచేసుకుంది. బాధితులు కొప్పోలు మానస-ప్రేమ్‌కుమార్‌లు తమ కుటుంబ అవసరాలను కోసం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్‌లో రూ.1లక్ష రుణం తీసుకున్నారు. ఈఎంఐలు సక్రమంగా చెల్లిస్తూ వస్తున్న క్రమంలో ఇటీవల ప్రేమ్ కుమార్ ఆరోగ్యం సరిగాలేక పనులకు వెళ్లకపోవడంతో చివరి మూడు నెలలుగా ఈఎంఐలు చెల్లించలేదు. ఇదే విషయాన్ని సదరు ఫైనాన్స్ సంస్థ ప్రేమ్‌కుమార్‌కు ఫోన్‌చేయగా చెప్పారు. అయినప్పటికీ కోర్టు ద్వారా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా సోమవారం ముగ్గురు రికవరీ వ్యక్తులు అతని ఇంటికి వచ్చి మూడు నెలల ఈఎంఐలు కట్టే వరకు ఇక్కడి నుండి కదిలేదే లేదని, లేనియెడల ఇంట్లోని వస్తువులు తీసుకువెళ్తామని నానాబీభత్సం సృష్టించారు.

ఈ సందర్భంగా బాధితులు మానసప్రేమ్‌కుమార్ దంపతులు మాట్లాడుతూ తాము తీసుకున్న అప్పుకు మొత్తం ఈఎంఐ లలో కేవలం మూడు మాత్రమే డ్యూ ఉన్నాయని వాటికి కూడా తాము అదనపు చార్జీలతో చెల్లిస్తామని ఎంత ప్రాధేయపడినప్పటికీ వినకుండా ఇంట్లోని వస్తువులను, తమ బైకును రోడ్డుమీదికి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసు స్పందించి వీరిపై చర్య తీసుకోవాలని కోరారు.

అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని వినతి



నవతెలంగాణ-వరంగల్

భద్రకాళి చెరువులో అక్రమ నిర్మాణాలు చేసూన్నారని వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేసి భద్రకాళి చెరువును కాపాడాలని చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పెరుమల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రకాళి చెరువు సర్వే నంబర్ 849లో 386.33 ఎకరాల భూమిని క్రమక్రమంగా కబ్జాదారులు వరంగల్ సంతోషిమాత దేవాలయం వెనుక వైపు నుండి పద్మక్షామ్మగుట్ట ఎదురుగాఉన్న చెరువు పరిసర ప్రాంతాల్లో సుమారు 50 ఎకరాల వరకు ఇప్పటికే కబ్జాకు చేశారన్నారు. ఇప్పటికీ ఇంకా హనుమకొండ పద్మాక్షి గుట్టఎదురుగా చెరువు మొరంతో పూడ్చి ఇంత బహిరంగంగా కబ్జా చేస్తుంటే సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, కుడా, జీడబ్ల్యూఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. స్వయంగా సంబంధిత అధికారులతో కలిసి చెరువులు పరిశీలించి ఇరిగేషన్, రెవెన్యూ మ్యాప్ ప్రకారం చెరువు చుట్టూ ఎఫ్‌టీఎల్ దిమ్మెలను ఏర్పాటు చేయాలన్నారు. అక్రమ నిర్మాణాలు, గుర్రపుడెక్కను తొలగించి భవిష్య త్ తరాల కోసం భద్రకాళి చెరువును కాపాడాలన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశానుసారం చెరువులో పట్టాభూములుఉన్నా ఎలాంటి నిర్మాణాలు చేయకూడదన్నారు.

చిరు వ్యాపారాలతోనే ఆర్థికాభివృద్ధి

నవతెలంగాణ-పర్వతగిరి

చిరు వ్యాపారాల తోనే ఆర్థికాభివద్ధి చేకూరుతుందని స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కిరాణం షాపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ ఓపెనింగ్ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, శ్రవణ్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడ



జూన్ 11న భద్రాచలంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే జై ఆది వాసీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ దాట్ల నాగేశ్వర రావు పిలుపు నిచ్చారు.సోమవారం మండలంలోని వేలుబెల్లి గ్రామంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను పూర్తిగా అంతమొందించే దిశగా గిరిజనేతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాలు చేశాయని, వాటిని అడ్డుకోకపోతే మన మనుగడే ఉండదని అన్నారు. ఆదివాసి మేధావులు ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని వెంకట్రాంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం అదే పాఠశాలలో జరిగింది. 25 సంవత్సరాల తర్వత కలుసుకుని వారు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. వారు చదువుకున్న రోజులని గుర్తుకు తెచ్చుకున్నారు. ఆనాటి గురువులు అంబడి పూడి వెంకటేశ్వరావు, బస్వ వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు.గురువులు వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉప్పలయ్య, సక్రాం, వెంకటే శ్వర్లు, శ్రీను, జంపన్న, తిరుమ లేష్, లలిత, రమాదేవి, నిర్మల, సరస్వతి, మాదవి, పద్మ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



కాచినపల్లి అమరవీరులకు జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం

కాచినపల్లి అమరవీరుల 32వ వర్ధంతి సభను సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల చిత్రపటానికి పూలు మాల వేసి సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా బయ్యారం సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లాకంటి సూర్యం మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం కాచినపల్లి అమరులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. అందులో భాగంగానే బడుగు బలహీన వర్గాల పేద ప్రజల జీవన విధానం వ్యవసాయం జీవన మార్గంగా పార్టీ ఆధ్వర్యంలో వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు అందించారని అన్నారు. ఈ పాలకవర్గ ప్రభుత్వాలు నరహంతక పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ పేరిట హత్యలు చేశారని అన్నారు. కాచనపెల్లి అమరులు 1991 మే 29న పోలీసులచే హత్యగావించబడ్డారని అనంతరం దానిని బూటకపు ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించిందన్నారు. రాజ్యం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను అణచివేస్తూ పాలకవర్గ పార్టీలు ప్రజలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ పాలకవర్గ పార్టీలకు వ్యతిరేకంగా ప్రజాపంథా మార్గాన ప్రజా ఉద్యమాలకు ప్రజలు ముందుండాలని పిలుపునిచ్చారు. కాచనపెల్లి అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా బయ్యారం సంయుక్త మండల నాయకులు నూతక్కి మధుసూదన్ రావు, గ్రామ కమిటీ నాయకులు పూర్ణ చంద్రరెడ్డి, వాసంశెట్టి అప్పయ్య, చిన్నం రాము, గణేష్, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో నుండి మంగలి కుంట వరకు రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ అమీర్‌శెట్టి వీరేందర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు సరియైన రోడ్డు లేకపోవడం వల్ల అవస్థలు పడుతున్నారని రైతులు ఎలాంటి అవస్థలు లేకుండా వారి వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు అనుగుణంగా రెండు లక్షల వ్యయంతో మట్టిరోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో 65 వేల రూపాయలు గ్రామ పంచాయతీ తరపున సమకూర్చగా మిగిలిన రూపాయలను రైతులు చందాలుగా వేసుకొని రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, ఆర్ఐ రవీందర్, బీఆర్ఎస్ నాయకులు జొన్నగొని సుదర్శన్ గౌడ్, రామరాజు,రైతులు ఐలయ్య, రాజు, గంగరాజు, కొమురయ్య, సుధాకర్, సురేష్, సంపత్, రాజన్న, అంకం రాజు, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ సేవ్యా-శాంతి(లేట్) దంపతుల కుమార్తె వివాహ వేడుకకు సోమవారం మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై నూతన వస్త్రాలు అందజేసి, లలిత-ధర్మరాజు దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచ్ తాటి వెంకన్న, నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్లు, పగడాల శ్రీనివాస్, నందగిరి భద్రయ్య, రాసమల్ల నాగేశ్వరరావు, కూసం రమేష్, సుమన్, తొట్టి అశోక్, కోడి అరుణ్, రమేష్, మమోజి, దేవరబోయిన శ్రీను, రావూరి సతీష్, శేఖర్ పాల్గొన్నారు.

దశాబ్ది వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు : కలెక్టర్


నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రాష్ట్ర శతాబ్ది అవతరణ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుండి 22 వరకు రాష్ట్ర శతాబ్ది వేడుకలలో రాష్ట్ర ప్రగతిని చాటేలా ఘనంగా నిర్వహించాలన్నారు. రైతు దినోత్సవం, ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమానలు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పాల్గొన్న కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ వేడుకలను షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి ఇప్పటికే పలు దఫాలుగా సమీక్ష, సమావేశాలు నిర్వహించామని, క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి కార్యక్రమాల నిర్వహణకు అనవైన ప్రదేశాలను గుర్తించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల ద్వారా సాధించిన ప్రగతి వివరించేలా దశాబ్ది వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కృష్ణవేణి, మధుమోహన్, డిఆర్‌డిఎ పిడి రామిరెడ్డి, ఎసిపి దేవేందర్‌రెడ్డి, సిపిఓ ఇస్మాయిల్, డిపిఓ రంగాచారి, డిఎఓ వినోద్‌కుమార్, డిసిఓ కిరణ్ కుమార్, డిఈఓ రాము, జెడ్పీ సిఇఓ వసంత, మున్సిపల్ కమిషనర్ రజిత, ఉద్యానవన అధికారి లత, చేనేత శాఖ అధికారి చౌడేశ్వరి, పంచాయతీ రాజ్ ఈఈ చంద్రశేఖర్, జనగామ తహశీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీ పై పోరాటలకు సిద్ధం : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-తొర్రూరు



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల సమవేశం సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్ల మధు మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల పైన ఒక స్పష్టత ఇచ్చి, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో కమిటీలు వేసి ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల దగ్గర నుండి డొనేషన్ పేరిట 15000 నుండి 25000 రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా ఎల్‌కేజీ విద్యార్థికి దాదాపు 70000 నుండి 80000 రూపాయలు ప్రవేట్ పాఠశాలలో తీసుకుంటున్నా విద్యా శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలకు విద్యాశాఖ అధికారి తక్షణమే శాకోజ్ నోటీసులు జారీ చేసి అట్టి పాఠశాల పైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్ బుకింగ్ పేరిట విద్యార్థుల దగ్గర్నుంచి ముందుగానే డబ్బులు వసూలు చేస్తున్నారని, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ముందుగానే యూనిఫామ్స్, బుక్స్ తీసుకోవాలని మెసేజ్లు చేస్తూ తల్లిదండ్రులను వేధిస్తున్నారని. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని మధు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల కార్యదర్శి మహమ్మద్ అమీర్, మండల నాయకులు రాజు, నితిన్, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఊర్లోకి వస్తే కాంగ్రెసును నిలదీయాలే...

కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమపాలనపై చర్చించండి - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

కేసీఆర్ పథకం అందని ఇల్లులేదు : ఎమ్మెల్యే రాజయ్య, అట్టహాసంగా మీదికొండ క్లస్టర్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



తెలంగాణ ఇస్తే కరెంటుండదు.. కరెంటు తీగలపై బట్టలారేసుకోవాలని నాటి కాంగ్రెస్ చివరి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నాడని, ఇప్పుడేమో బీజేపిలో చేరిండని, ఊర్లోకి వస్తే కాంగ్రెసును నిలదీయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. సోమవారం మండలంలోని చాగల్లు గ్రామంలో మీదికొండ క్లస్టర్-2 ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బోయినపల్లి మాట్లాడుతూ పార్టీ శ్రేణులను చూసి, శాసనసభ ఆత్మీయ సమ్మేళనంగా వర్ణించారు. 2004లో కాంగ్రెస్ పొత్తు కుదిరినప్పటికీ తాను ఎంపీగా, ఘన్‌పూర్‌లో రాజయ్య ఎమ్మెల్యేగా పోటీచేశామని అన్నారు. రాజకీయాల్లో ఓపిక ఉండాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ సూచన మేరకు ఆత్మీయ సమావేశాలు జరుగుతున్నాయని పార్టీలో భిన్న అభిప్రాయాలు ఉంటే సరిచేసుకుని రానున్న ఎన్నికల్లో మరోమారు గెలుపే ఉద్దేశ్యమని అన్నారు. స్వరాష్ట్రం వచ్చి, 10ఏండ్ల బిడ్డగా గడుస్తున్న తరుణంలో, జూన్ 2నుంచి22వరకు దశాబ్ది ఉత్సవాలు జరుపుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.గతంలో ప్రజలంతా భయాందోళనలో బతికామని, వందలాది పత్తి రైతు ఆత్మహత్యలు, ఎక్కడా చూసిన రక్తపాతం ఉండేదని, కరెంటు ఎప్పుడోస్తోందని రాత్రిపూట వేచి చూసేవారని అన్నారు. మేధావులైన జయశంకర్ కేసీఆర్ నాయకత్వంలో రాజకీయ బలంతో రాష్ట్రం సాధించవచ్చునని భావించి, 14ఏండ్ల పోరాటంతో సాధించుకున్న తెలంగాణలో 2సార్లు ప్రజలు రాజ్యాధికారం అందించారని, సుభిక్షమైన పాలనపై బిజేపి,కాంగ్రెస్ నిందలేస్తున్నాయని ధ్వజమెత్తారు. రైతాంగానికి నిరంతర విద్యుత్ అందిస్తూ, మిషన్ కాకతీయతో 44వేల చెరువుల పునరుద్ధరణ చేసి భూగర్భ జలాలు పెంచినామని, ఎనుకటి మాదిరి జూన్, జూలై నెలల్లో కాల్వల్లో నీళ్ళు పారుతాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కేవలం ఒక్కో రైతుకు 13క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, బీజేపీ మొత్తమే ధాన్యం కొనుగోలు చేస్తలేదని ఆరోపించారు. రానున్నది మన ప్రభుత్వమేనని, ప్రజా సంబంధాలు కల్గిన ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇస్తామని కేసీఆర్ చెప్పారని, బయటోడొచ్చి నామినేషన్ వేయాలంటేనే జంకాలన్నారు. ఎమ్మెల్సీలు మంకెన కోటిరెడ్డి, బస్వరాజు సారయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శమని, ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తూ, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ, గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకం అందని ఇల్లులేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఆఫీస్ ఇంచార్జ్ ఆకుల కుమార్, నియోజక వర్గ కోఆర్డినేటర్లు కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, ఎర్రోళ్ల కుమార్ గౌడ్, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఏఎంసి చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసి కనకం స్వరూప గణేష్, బెల్లపు వెంకటస్వామి, మహిళా నాయకురాలు ఉడుగుల భాగ్య, ప్రసాద్ బాబు, మల్లేశం, కోల హరిక్రిష్ణ, గాదె రాజు, జోగు కుమార్, వినయ్, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి మరో పోరాటం : ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-మహబూబాబాద్




ప్రజల ఆకాంక్షల మేరకు అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి మరో పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని మాజీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం పిలుపు నిచ్చారు. మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపాన్ని మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ రవీంద్రరావు, మాజీ జెఎసి చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణతో కలిసి ప్రొఫెసర్ కోదండరాం ప్రారంభించారు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా అమరవీరుల స్థూపాలు నిర్మించినప్పటికీ మానుకోట స్తూపం అమరవీరులకు చిహ్నంగా మిగిలిందన్నారు. ఆనాడు తెలంగాణ కోసం ప్రజలు వీరోచితంగా పోరాడిన రోజులు మళ్లీ గుర్తుకొస్తున్నాయన్నారు. తెలంగాణ ఉద్యమానికి మానుకోట ఘటన ఊపిరి పోసిందన్నారు.తెలంగాణ గడ్డపై సీమాంధ్ర నాయకులు సాగిస్తున్న పెత్తందారు విధానాలకు మానుకోట రైల్వే స్టేషన్లో విద్యార్థి ఉద్యమకారులు ఎదుర్కొన్నారు అని అన్నారు. అన్ని వర్గాల ప్రజల పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. నేటికీ దోపిడీ కొనసాగుతుందని, పోడు రైతులకు పట్టాలు ఇవ్వడానికి చేతులు రావడంలేదని అన్నారు. నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్లు రాసి పేపర్ లీకేజీలతో విసిగి వేసారి పోయారన్నారు. తెలంగాణ రైతులు ధాన్యం అమ్ముకోవడానికి అవస్థలు పడుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో దోపిడీ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విద్యార్థి రాజకీయ మహిళ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాల మహానాడు జాతి అధ్యక్షులు అద్దంకి దయాకర్‌ఉద్యమకారులు అంబటి శ్రీనివాస్, మారినేని వెంకన్న, పాపిరెడ్డి, తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు, మండల వెంకన్న, డాక్టర్ బి.నెహ్రూ రాథోడ్, గుగ్గిల పేరయ్య, పరకాల శ్రీనివాస్ రెడ్డి, చిన్న చంద్రన్న, మైసా శ్రీనివాస్, చుంచు శ్రీశైలం పాల్గొన్నారు.

దేశ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే రాష్ట్రం అభివృద్ధి - కాంగ్రెస్, బీజేపీ విమర్శలను తిప్పి కొట్టాలి - మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



దేశంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేయని హామీలతో దేశ ప్రజలను నిరుద్యోగ యువతను మోసం చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. సోమవారం మండలంలోని పాలకుర్తి వన్, టూ ఎంపీటీసీల పరిధిలోని ఆత్మీయ సమ్మేళనాన్ని మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్‌లో, దర్దేపల్లి ఎంపీటీసీ పరిధిలోని దర్దేపల్లి, టీఎస్ కేతండా, కొండాపురం ఎంపీటీసీ పరిధిలోని కొండాపురం, పెద్ద తండా (కె) గ్రామాలతో దర్దేపల్లిలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు, డిసిసిబి జిల్లా చైర్మన్ మార్నేని రవీందర్రావులతో కలిసి మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసిందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి పాలనలో నిత్యవసర సరుకుల ధరలతో పాటు చమరులు ధరలుపెరగడంతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం ఎక్కువైందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సంక్షేమంలో అభివృద్ధి చెందుతుంటే జీర్ణించుకోలేని కాంగ్రెస్, బిజెపి విమర్శలు చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ బిజెపిల విమర్శలను కార్యకర్తలందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచులు వీరమనేని యాకాంతరావు, ఇమ్మడి ప్రకాష్, లావుడియా శాంతమ్మ, ధారావత్ బాలు నాయక్, మంగ భాగ్యమ్మ సోమయ్య, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి, తొర్రూర్ సొసైటీ చైర్మన్లు అశోక్ రెడ్డి, గోనే మైసిరెడ్డి, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, ఆయా గ్రామాల ఆత్మీయ సమ్మేళనం ఇన్చార్జీలు చిక్కుడు రాములు, భూమా రంగయ్య, కమ్మగాని రమేష్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్, నాయకులు లావుడియా మల్లు నాయక్, లావుడియా అశోక్ నాయక్, ఎంపీటీసీలు మంద వీరలక్ష్మి సోమయ్య, లావుడియా లలిత దేవేందర్ లతోపాటు ఆయా గ్రామాల వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ దీపికల అక్రమ అరెస్టులు

నవతెలంగాణ-గార్ల



వీవోఏల సమస్యలను పరిష్కరించాలని గత 43 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్న వీవోఏలను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. వీవోఏల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహాధర్నా కార్యక్రమం నేపథ్యంలో వివోఏలను సోమవారం తెల్లవారుజాము నుండి అక్రమంగా ముందస్తు అరెస్టులకు తెలంగాణ ప్రభుత్వం పూనుకున్నదని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోగా అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని మండి పడ్డారు. అరెస్టులు చేసిన వీవోఏలను బి శ్రీనివాస్, డి. మంగ్యా, వెంకటేష్, చంటి పాప తల్లి యస్.దేవికలను అక్రమ అరెస్టు చేశారని వారిపై ఎలాంటి కేసులు పెట్టకుండా బేషరతుగా విడుదల చేయాలని కోరారు.



అభివృద్ధి పనులకు మంత్రి, ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి చెరువు ముందు తండా నుండి ఉప్పరపల్లి వరకు వయా మర్రి తండా, గోప్య తండా బిటి రోడ్డు నిర్మాణ పనులను, కేసముద్రం మండలం గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (బాలికల)లో నూతన తరగతి గదుల భవన సముదాయ నిర్మాణ పనులకు, నూతన వసతి భవన సముదాయాలకు మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, ఎంపిపి చంద్రమోహన్, జెడ్పిటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, సత్యనారాయణ రావు, నజీర్ అహ్మద్, ఎలబోయిన సారయ్య, శశికళ, నీలం దుర్గేష్, కముటాం శ్రీను, శ్రీనివాస్, మహేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణపురం సబ్ స్టేషన్ ప్రారంభించాలి

నవతెలంగాణ-గార్ల



మండలంలోని సత్యనారాయణపురం విద్యుత్ సబ్ స్టేషన్ ను వెంటనే ప్రారంభించి సమీప గ్రామాలకు విద్యుత్ సరఫరాను అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరినాయక్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మెదరమెట్ల గిరిప్రసాద్‌లు డిమాండ్ చేశారు. సత్యనారాయణపురం విద్యుత్ సబ్ స్టేషన్ ను వెంటనే ప్రారంభించాలని సీపీఎం అధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషను ముందు సోమవారం గ్రామస్థులు, రైతులతో కలిసి అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యనారాయణపురం సబ్ స్టేషన్ నిర్మాణం చేసి సంవత్సరాలు గడుస్తున్న అధికారుల జాప్యంతో లోడ్ కూడా అధికంగా పడటం వల్ల సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఆయా గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా కాక ప్రజలు లో-వోల్టేజ్ సమస్యతో తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారని అందోళన వ్యక్తం చేశారు.వేసవికాలంలో ప్రజలు ఉక్కపోతతో అల్లా ఆడుతున్నారని, రానున్న పంటల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సత్యనారాయణపురం సబ్ స్టేషన్ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం ఉప సర్పంచ్ నాదెండ్ల శ్రీలత, గ్రామస్థులు, మహిళలు రాధా, శారద, సరిత, మంగమ్మ, శ్రీను, వెంకన్న, మింటూ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించిన ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్

నవతెలంగాణ-గూడూరు




గూడూరు మండలంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను వరంగల్ ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.నాగేంద్ర రావు సోమవారం సందర్శించారు. స్టేషన్లో జరుగుతున్నటువంటి క్రైమ్ పనితీరుపై సమీక్షించారు. పీడియాక్ట్ అమలు పరచటం, బైండోవర్ కేసులు, నేరాలకు పాల్పడ్డ వాహనాలు, నల్లబెల్లంను సీజ్ చేసే విషయంలో సంతృప్తి వ్యక్తం చేస్తూ సిఐ బిక్షపతిని ఎక్సైజ్ శాఖ సిబ్బందిని అభినందించారు. మరికొంత చురుకుగా పనిచేసి స్టేషన్‌కు మంచి పేరు తీసుకురావాలన్నారు. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వైన్ షాప్‌ల లైసెన్స్ హోల్డర్లను పిలిపించి ప్రభుత్వ నియమ నిబంధనలకనుగుణంగా మద్యం విక్రయించాలని, కస్టమర్లకు కావాల్సిన స్టాక్స్‌మెయింటైన్ చేస్తూ వ్యాపారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్, శ్రీనివాసరెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ సిఐ తాళ్లపల్లి శ్రీనివాస్, గూడూరు సిఐ బిక్షపతి పాల్గొన్నారు.

ఆగస్టు 25 వరకు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పనుల పురోగతిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో మంత్రి ఎర్రబెల్లి సమీక్ష

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న పర్యాటక పనులతో పాటు అభివృద్ధి పనులు ఆగస్టు 25 వరకు పూర్తి చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పర్యాటక పనులతో పాటు పలుఅభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజాపతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, దేవాలయాల పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. అభివద్ధి పనులు ఆగస్టు 25లోగా పూర్తి చేయాలని, పనుల నాణ్యతలో రాజీ పడొద్దని సూచించారు. పనులు పూర్తి కావడంతోపాటు వాటి ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఎర్ర బెల్లి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజ లు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం



నవతెలంగాణ-ఆత్మకూర్

నెలవారిగా ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకునే సమయంలో పురిటినొప్పులు రావడంతో 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గంమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువకావడంతో అంబులెన్స్ సిబ్బంది ప్రసవం చేశారు. మండలంలోని హౌస్ బూజుర్గ్ గ్రామానికి చెందిన సయ్యద్ కరినాబీ (28) ఇంట్లో ఉండగా ఏడునెలలకే నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కి ఫోన్ చేయడంతో సకాలంలో ఇంటికి చేరుకొని వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా దామెర మండలం ఊరుగొండ గ్రామ సమీపంలో పురిటి నొప్పులు రావడంతో 108 సిబ్బంది వాహనంలోనే డెలివరీ చేసారు. తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నారని మెడికల్ టెక్నీషన్ నంగునూరి రామమూర్తి, పైలెట్ ముత్యాల ప్రకాష్‌లు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఎంపీపీ పరామర్శ



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన గుండె చిరంజీవి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా సోమవారం ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మతుని సోదరుడు తొర్రూరు మున్సిపల్ మాజీ కమీషనర్ గుండె బాబు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనతి కాలంలోనే కుటుంబంలో ఇద్దరు వ్యక్తులు అకాల మరణం చెందడం బాధాకరం అన్నారు. బాధిత కుటుంబానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అండదండలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండూరు సర్పంచ్ కర్ర సరిత రవీందర్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్, ఉప సర్పంచ్ కొమ్ము రాజు, పెండ్లి వెంకన్న, పెండ్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

నవతెలంగాణ-రాయపర్తి



మండల కేంద్రంలోని గణపురం చెరువులో జరుగుతున్న జాతీయ ఉపాధిహామీ పథకం పనులను సోమవారం సర్పంచ్ గారెనర్సయ్య పంచాయతీ కార్యదర్శి అశోక్‌తో కలిసి పరిశీలించారు. ఉపాధి హామీ కూలీల పనిదినాలు, తదితర వసతులను గురించి వారినిఅడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో తాగునీరు, నీడ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. ఆయనతోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉమా, గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ రామచంద్రయ్య ఉన్నారు.

దశాబ్ది ఉత్సవాలు అంబరాన్నంటాలి

రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు రాయపర్తి మండలంలో అంబరాన్నం టేలా నిర్వహించాలని ఎంపీపీ చినుగు అనిమిరెడ్డి అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 2 నుంచి 22 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది అన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ గుగులోత్ కిషన్ నాయక్, ఎంపీఓ తుల రాంమ్మోహన్, ఏఈఓ హిమబిందు, మహబూబ్ నగర్ ఎంపీటీసీ చిక్కొండ రజిత వీరస్వామి, జగన్నాథపల్లి సర్పంచ్ గూడెల్లీ శ్రీలత శ్రీనివాస్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కంఠమహేశ్వర విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని లేంకాలపల్లిలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొడుగుల సునీత ప్రవీణ్‌గౌడ్, సర్పంచ్ మేకల లక్ష్మీ సాంబయ్య, ఉపసర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ చేరాలు, మాజీ ఎంపీటీసీ సజన రత్నాకర్ గౌడ్, కుల పెద్దమనుషులు, గౌడ కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని ఊకల్‌కు చెందిన ముదిరాజు సంఘం నాయకులు, గ్రామ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును క్యాంపు కార్యాలయంలో కలిసి పెద్దమ్మ గుడి నిర్మాణానికి నిధులు కేటాయించాలని అడగగా మంత్రి వెంటనే రూ.5 లక్షలు నిధులను మంజూరు చేశారు. నాయకులు మంత్రిని పూలమాల, శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మాజీ సర్పంచ్ బొడ్డు రంగయ్య, మండల పార్టీ నాయకులు రావుల వెంకటరెడ్డి, గొల్లపల్లి సదా శ్రీను, ముదిరాజ్ కమిటీ అధ్యక్షుడు నర్సింహుల రమేష్, ప్రధాన కార్యదర్శి కొండా మహేందర్, ఉపాధ్యక్షుడు నర్ర దేవేందర్, గౌడ్ కులస్తులు బుర్ర రామ్మూర్తి, గౌని అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్‌గా సంపత్‌కుమార్

నవతెలంగాణ-ఐనవోలు



మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్‌గా మునిగాల సంపత్ కుమార్‌ని ఎంపికచేస్తూ వ్యవసాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ఐనవోలు మండల కేంద్రంలో డీసీసీబీ చైర్మన్ మార్నెని రవీందర్‌రావుతో కలిసి మునిగాల సంపత్ కుమార్‌కి నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, సర్పంచ్ జన్నుకుమారస్వామి, సింగారపు రాజు, బైరి వెంకటయ్య మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-హనుమకొండ

వ్యక్తి తన దైనందిన జీవితంలో ప్రతిరోజు యోగా చేయాలని 58 బీఎన్ సీఆర్‌పీఎఫ్ డీసీ.సుమ తెలియజేశారు. జూన్21 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 25 రోజుల కౌంట్ డౌన్ కార్యక్రమంలో నక్కలగుట్ట హరిత కాకతీయలో ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లతో పాటు అధికారులు పాల్గొని ఆసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఆర్‌పీఎఫ్ డీసీ సుమ మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టినయోగ విశ్వవ్యాప్తమై ఎంతోమందికి ఆరోగ్యప్రదాయంగా ఉందని తెలియజేస్తూ, అలాంటి యోగా ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని అభ్యాసం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ డీసీ తులసి, జవాన్లు, యోగాసాధకులు హిమ, రవీంద్రచారి, హరి, మంజుల రెడ్డి, కౌసల్య , అమరావతిలు పాల్గొన్నారు.

రెడ్డి సంఘాల జేఏసీ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జూన్ 1న మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో జరిగే రెడ్ల ఆత్మీయ సభకు ఉదయం 10:30 గంటలకు అందరూ తప్పకుండా వచ్చి రెడ్ల ఐక్యతను చాటి చెప్పాలని ఎల్కతుర్తి గ్రామ సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు కొమ్మిడి జితేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎడెల్లి రామ్‌సుధాకర్ రెడ్డి, కొమ్మిడి రమణారెడ్డి, పెండ్యాల మహేందర్ రెడ్డి, సంఘం సభ్యులు కొమ్మిడి రమణారెడ్డి, నల్ల కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రెడ్డి కార్పొరేషన్ సాధనకు అందరు కలిసి ఉద్యమించాలని, రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఈ ఆత్మీయ సభను నిర్వహిస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు. సభకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.

హరికృష్ణకు మాజీ ఎంపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తండ్రి డాక్టర్ సుదర్శన్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. సుదర్శన్ దశదినకర్మ శాయంపేట గ్రామంలోని ఎస్‌వీకేకే ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగింది. కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నా గరాజు, మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, సీనియర్ పాత్రికేయులు ఓల్లాల వెం కటరమణ, మాజీ స్పీకర్ ఓఎస్‌డీ గడ్డం భాస్కర్, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ ధైనంపల్లిసుమన్, మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్‌లు హాజరై సుదర్శన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి హరికృష్ణకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలు ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని స్థానిక మోడల్ స్కూల్ లో 6,7,8,9 తరగతులకు సోమవారం నుండి ప్రవేశాలు ప్రారంభమైనట్లు ఇంచార్జీ ప్రిన్సిపాల్ వీవీ గణేష్ తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోకున్నా నేరుగా తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన తదుపరి ప్రవేశం పొందవచ్చని తెలిపారు.అలాగే పదవ తరగతి పాసైన విద్యార్థులు తప్పనిసరి ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 30 తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం 47వ డివిజన్‌కు చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి శివగల్ల రాజయ్య అనారోగ్యంతో సోమవారం మరణించాగా మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రాజయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్‌కుమార్, ఇమ్మడి బాబు, రావుల విద్యాసాగర్, సత్యవరం మధుకర్, ప్రభాకర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



పల్లె పల్లెనా పండుగలా ఏర్పాట్లు చేయాలి

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజలను విస్తృతంగా భాగస్వాములను చేస్తూ జూన్ 2 నుండి 22 వరకు 21 రోజుల పాటు అత్యంత వైభవంగా ఈ ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆయా శాఖల అధికారుల ను ఆదేశించారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై హన్మకొండ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన ఆయా అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్రావతరణ జరిగి 10 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఉత్స వాలను ఘనంగా నిర్వహించాలి. పండుగ వాతా వరణంలో రోజుకో కార్యక్రమం చొప్పున మొత్తం 21రోజుల పాటు తెలంగాణ సాధించిన విజయాలను ప్రజలకు తెలిపేలా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రావ తరణ దశాబ్దిఉత్సవాలు పల్లె పల్లెనా జరగాలని, ప్రతి గ్రామాన్ని ఒకయూనిట్‌గా తీసుకుని, ఆయా గ్రామాల్లో 23రోజులపాటు ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు ఈపదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రదర్శనలు జరగాలన్నారు. అధికారులు ఆయా శాఖల వారీగా సమన్వయంతో పని చేయాలి. అంతా కలిసికట్టుగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. వివిధవర్గాల వారీగా, వృత్తుల వారీగా, సమాజంలోని ప్రజలందరినీ భాగస్వాములను చేయాలన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పంచాయతీ వివిధ అభివృద్ధి కమిటీలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలను భాగస్వాములను చేయాలి. సీపీ రంగనాధ్ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా పోలీస్‌శాఖ తరపున అన్నీకార్యక్రమాలకు పోలీస్ బందోబస్తుచేస్తామన్నారు. కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ దశాబ్దిఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున విస్తత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలుఇచ్చామన్నారు.జిల్లాప్ర ముఖులు, కవులు, కళాకారుల, కార్పొరేటర్లు ఉత్సవా ల నిర్వహణపైఅభిప్రాయాలను సెకరించారు. విలువైన అభిప్రయాలను అమలు చేస్తా మన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, డీఆర్‌వో వాసుచంద్ర, డీఆర్‌డీవో పీడి ఆకవరం శ్రీనివాస్‌కుమార్, సీపీవో సత్యనారాయణరెడ్డి, విద్యా, వైద్య,ఆరోగ్య, మున్సిపల్, వ్యవసాయ, విద్యుత్, పారిశ్రామిక రెవిన్యూసంక్షేమ జిల్లా ఉన్నత అధికారులు , పలువురు ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

కురువృద్ధుని గ్రామ శివారులో వదిలేయడం బాధాకరం

నవతెలంగాణ-రాయపర్తి

కురువృద్ధుడు చిన్నాల కొమురయ్యను గ్రామ శివారులో వదిలేయడం బాధాకరమని అతని బాగోగులను తన బావమరుదులు తప్పక చూడాలని స్థానిక తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ అన్నారు. గత రెండు రోజులుగా మండల కేంద్రంలోని చిన్నాల కొమురయ్య అనే వృద్ధుని ఆస్తిని పంచుకున్న బావమరదలు అతనిని గ్రామశివారు నిర్మానుష్య ప్రాంతంలో వదిలేసిన ఘటనపై నవతె లంగాణ 'అండగా నిలవాల్సిన వారే.. అనాథను చేశారు' అనే 'నవతెలంగాణ కథ నంతో ఇంటికి చేరిన కొమురయ్య' అనే కథనాలను ప్రచురించడంతో సోమవారం తహశీల్దార్ సత్యనారాయణ వృద్ధుడు ఉంటున్న నివాసానికి వెళ్లి పండ్లు అందజేసి అతని పరిస్థితిని అడిగి తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా తహశీల్దార విలేకరులతో మాట్లాడుతూ కొమురయ్య ఆలనాపాలనపై అతని బావమరుదులు చందు పెద్ద సాయిలు, చందు కొమురయ్య, చందు పర్వతాలు స్పందించకుంటే సీనియర్ సిటిజన్‌యాక్ట్ ద్వారా కొమురయ్యకు గతంలో ఉన్నటువంటి వ్యవసాయ భూమిని మళ్లీ అతని పేరుపైనే పట్టా చేయడం జరుగుతుందన్నారు. ఆయనతోపాటు రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య జీపీకార్యదర్శి అశోక్ నాయక్, జీపి బిల్ కలెక్టర్ రామచంద్రయ్య, వీఆర్‌ఏలు పెద్ద వెంకన్న, రాంమ్మూర్తి, రాజు ఉన్నారు.

కమిషనరేట్ పరిధిలో ఎస్సైల బదిలీలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొంత మంది ఎస్‌ఐలను కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏవి.రంగనాథ్ బదిలీ చేసి ఉత్తర్వులు జారీచేశారు. ఎం.సురేష్ విఆర్ నుండి హసన్‌పర్తి, భూక్యా చందర్ విఆర్ నుండి కేయుసి, ఎ.ప్రవీణ్ కుమార్ వి.ఆర్ నుండి వర్ధన్నపేట్, బి.రామారావు వర్ధన్నపేట నుండి హనుమకొండ, డీ వీ.ఫణి విఆర్ నుండిసి సుబేధారి, రాజు హనుమకొండ నుండి టాస్క్ ఫోర్స్,జీ అరుణ్ రిపోర్ట్ ఫ్రమ్ భద్రాది కొత్తగూడెం నుండి జనగామ, బీ మాధవ్ విఆర్ నుండి మట్వాడా,ఎండీ.గాలిబ్ వీఆర్ నుండి సుబేధారి,గాలిబ్ షరీఫ్‌వీఆర్ నుండి ఇంతేజార్ గంజ్, ఎండీ.వలి వీఆర్ నుండి హసన్‌పర్తి, కే.లక్ష్మి వీఆర్ నుండి భరోసా సెంటర్, ఎస్ డేవిడ్ వీఆర్ కొడకండ్లకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ ఉత్తర్వులను జారీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఎంసీపీఐ నాయకుని మృతి

నవతెలంగాణ కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మూడో డివిజన్ పరిధి ఆరేపల్లి సమీపంలోని అగ్రికల్చర్ కాలేజ్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు బండారి చిరంజీవి (35) అక్కడికక్కడే మతి చెందాడు. ఏనుమాముల ఎస్సై రాజన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం దామెర మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ఎంసిపిఐయు జిల్లా కమిటీ సభ్యుడు, విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారి చిరంజీవి వ్యక్తిగత పని నిమిత్తం హనుమకొండకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళుతున్న క్రమంలో ఆరేపల్లి సమీపంలోని అగ్రికల్చర్ కాలేజ్‌వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొని అక్కడికక్కడే మతి చెందాడు. ఆగి ఉన్న లారీలో ఉన్న గజ స్థంభం 15 ఫీట్లు బయటకు ఉండడం, రాత్రి పూట కావడంతోనే ప్రమాదం జరిగినట్లు ఎస్సై రాజన్ బాబు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మేయర్, కమీషనర్‌లను కలిసిన ఆర్ఎఫ్ఓ

నవతెలంగాణ-వరంగల్

బల్దియా రీజనల్ ఫైర్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన వీ పాపయ్య నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషాను ప్రధాన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఇంతకు ముందు ఆయన ఆర్ఎఫ్ఓగా హైదరాబాద్ సెంట్రల్ రీజియన్ లో విధులు నిర్వహించి బదిలీపై కార్పొరేషన్‌కు వచ్చారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-నడికూడ

పరకాల నియోజకవర్గం నడికుడ మండల కేంద్రంలో సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, నాయకులు పెసరు విజయ్ చందర్ రెడ్డిలు వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు జరుగుతున్న నష్టాలపై మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కానీ, పీఏసీఎఎస్ చైర్మన్లు, సర్పంచులు, అధికారులు ఎందుకు పరిశీలించడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, నడికూడ మండల ప్రధాన కార్యదర్శి గోనెల కోటి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సింగవేనా రవీందర్ యాదవ్, ముర్రి మొగిలి, తూముల శ్రీనివాస్, చిలుకల రంజిత్, దుబాసి వెంకటస్వామి, మంద రామేశ్వర్, నల్లల రాజేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఉద్యమాలకు పునరంకితం కావాలి

నవతెలంగాణ-హన్మకొండ

టీపీటీఎఫ్ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల కోసం ఉద్యమాలకు పునరంకితం కావాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నే బోయిన తిరుపతి, కార్యదర్శి రావుల రమేష్‌లు పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాశాఖ కార్యాలయంలో టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు నటరాజ్ కార్యాలయం ముందు టీపీటీఎఫ్ జెండాను ఎగురవేశారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు టీపీటీఎఫ్ ఉద్యమాలకు పునరంకితం కావాలని పిలుపు ఇచ్చారు.

దళితుల భూమిని దళితులకు కేటాయించాలి

నవతెలంగాణ-కాజీపేట

కడిపికొండ గ్రామ ప్రజలదళిత భూమిని దళితులకే కేటాయించి పట్టాలివ్వాలని బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాదారపు రవికుమార్ అన్నారు. కాజీపేట మండలం కడిపికొండలో గత కొన్ని రోజులుగా సర్వే నెంబర్ 366 లో గల 32 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని అట్టి భూమిని దళితులకు కేటాయించాలని కోరుతూ బీఎస్పీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బస్కే నాగరాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం హనుమకొండ జిల్లా ఆర్డీవో కార్యాలయం నందు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాదారపు రవికుమార్ మాట్లాడుతూ కడిపికొండ సర్వే నెంబర్ 366 లో 32 ఎకరాల భూమి ఆక్రమనకు గురైందని వివాదాస్పదమైన విషయం తెలిసిందే.అట్టి భూమిని ఆక్రమణ నుండి కాపాడి కడిపికొండ గ్రామ దళితులకు సంక్రమించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. అర్హులైన కడిపికొండ దళితులకు సంబంధిత భూమిని తిరిగి అప్పగించే వరకు పోరాడుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్ బోసు రాజేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి : మేయర్

నవతెలంగాణ-వరంగల్



దశాబ్ది ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించుట కు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి, అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధానకార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధ్యక్షత న బల్దియా లోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం సూచించిన క్యాలెండర్ ప్రకారం అంకితభావంతో కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బల్దియా అదనపు కమిషనర్ రవిందర్ యాదవ్, ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర, కష్ణ రావు, సిహెచ్ ఓ శ్రీనివాసరావు, సీఎంహెచ్ ఓ రాజేష్, ఆర్ ఎఫ్ ఓ . పాపయ్య, సిపి వెంకన్న, డిసి జోనా, ఈఈ లు, విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనాభా దమాషా ప్రకారం సీట్లు కేటాయించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లు కేటాయించాలని తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు బేటి రాజు ఆధ్వర్యంలో కాశిబుగ్గలో జరిగిన సమావేశానికి ప్రతాపగిరి విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు పాలక ప్రభుత్వాలు బీసీల అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు పార్టీ పదవుల్లో, నామినేట్ పదవుల్లో, చట్టసభల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ సమస్యలపై కుల, రాజకీయ, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలతో జూన్ 25న కాశిబుగ్గలోని కేవీఎస్ ఫంక్షన్ హాల్ లో తూర్పు నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ రామ్మోహన్, రాష్ట్ర నాయకులు పైడిపాల వెంకటేశ్వర్లు, దొడ్డి శేఖర్, గోగికర్ క్రాంతి కుమార్, రావుల సదానందం, ఏదలపురం బ్రహ్మాచారి, వంగరి శ్రావణ్, శ్రీకాంత్, అనుదీప్, నవీన్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్‌గా ఎండీ.స్టాలిన్ బేగ్

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) కుటుంబ సంక్షేమ నిధి పథకం హనుమకొండ జిల్లా కన్వీనర్‌గా ఎండీ.స్టాలిన్‌బేగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ వెల్లడించారు. సోమవారం జిల్లా టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు . స్టాలిన్ ప్రస్తుతం భీమదేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి పథకంలో సభ్యులుగా చేరిన వ్యక్తులకు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన ఎండీ.స్టాలిన్ బేగ్ మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ నిధి పథకాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరించుటకు కషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏం.సదాశివరెడ్డి, పెండెం రాజులకు కతజ్ఞతలు తెలిపారు.

కార్మిక యుద్ధభేరికి కార్మికుల్లారా తరలిరండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం ఆవరణలో మే 31వ తేదీ సాయంత్రం 5 గంటలకు కార్మికుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక లోకం అలుపెరుగని పోరాటం చేద్దాం రండి అని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘం టీఎమ్మార్పీఎస్ కార్మిక సంఘం సంయుక్త కార్యవరణతో డివిజన్ డివిజన్ తిరిగి కార్మికులను ఏకంచేసి కార్మికయుద్ధ భేరికి కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కార్మిక సంక్షేమ మహోత్సవ కన్వీనర్ పుల్ల శ్రీనివాస్, టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు బొట్ల భిక్షపతి, 53 డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు, హనుమకొండ జిల్లా ఇన్‌ఛార్జ్ నాయిని రవి, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ జిల్లా అధ్యక్షుడు నద్దునూరి రాజేష్ కన్న, టీఎమ్మార్పీఎస్ హనుమకొండ జవాన్ల అధ్యక్షుడు మున్నంగి రఘు, అర్బన్ మలేరియా 90 అధ్యక్షుడు అలువాల ఉమేందర్, టీఎమ్మార్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క ఏలియా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎండి. రహీమ్ ఆధ్వర్యంలోలి రాష్ట్ర పార్టీ కార్యదర్శి బా బాఖాదర్ అలీ అందుబాటులో ఉన్న నాయకులతో కలిసి హన్మకొండ పోలీస్ హెడ్ క్వార్టర్ చౌరస్తాలో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీడీపీ స్థాపించి 9నెలలకాలంలోనే అధికారంలోకి వచ్చిన వెంటనే కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పెద్దఎత్తున ప్రజలకు అనేకసంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం లో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో స్థానిక సంస్థల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత స్వర్గీయ ఎన్టీ రామారావుదన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు తెలుగు దేశం పార్టీ ఎన్టీ రామారావు సూచించిన దానికి అనుగుణంగానే ఈనాడు మన జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బడుగు, బలహీన వర్గాల కోసం, యువత కోసం అనేకరకాల సంక్షేమ పథకాలను తెచ్చి అభివద్ధి కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందని, వారి ఆయన ఆశయాలకు అనుగణంగా ప్రతీ టీడీపీ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి బాబా ఖాదర్ అలీ, నాయకులు బైరపాక ప్రభాకర్, చిలువేరు మహేష్, వల్లేపు శ్రీనివాస్, కటకం కుమారస్వామి, అనిశెట్టి సతీష్, మాడగానిమనోహర్, కొంగర ప్రభాకర్, మహేందర్, శివరాత్రి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మహాసభకు వేలాదిగా తరలిరండి

నవతెలంగాణ-దామెర

దామెర మండలం పులుకుర్తి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ దామర మండల ఇన్‌ఛార్జ జిల్లెల్ల మురళి మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న హనుమకొండ జిల్లా కన్వీనర్ గద్దెల సుకుమార్ మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది.. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత సాధనకై ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభ జూన్ 4వ తేదీ సాయంత్రం 5 గంటలకు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియం ప్రాంగణంలో హనుమకొండ నందు జరుగుచున్నది. జిల్లా మహాస భకు ముఖ్య అతిథిగా మందకష్ణ మాదిగ పాల్గొనడం జరుగుతున్నది కావున వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గోవింద్ కర్ణాకర్ మాదిగ , బొట్ల ప్రశాంతి మాదిగ, గోవిందు అభిలాష మాదిగ, గోవిందు మహిపాల్, దయాకర్, సౌజన్య, బక్కయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ : మొలుగూరి

నవతెలంగాణ-నడికూడ

అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీజేపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, నియోజకవర్గ నాయకులు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డిలు అన్నారు. పరకాల పట్టణంలోని బీజేపీ మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి, పరకాల నియోజకవర్గ నాయకులు డాక్టర్ పేసరు విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈమధ్య బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కట్టగాని శ్రీకాంత్ గౌడ్‌పై దాడిని ఖండించారు. శ్రీకాంత్ గౌడ్ పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారా అని పోలీసులను ప్రశ్నించారు. పత్రిక ముఖంగా ఎమ్మెల్యే చేస్తున్న ఆగడాలను ప్రజలకు తెలుపుతామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పరకాలలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, బలభద్ర రాజు, కాసగాని రాజ్ కుమార్, మంద రామేశ్వర్ ,నల్లెల రాజేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ మహిళ కుటీర పరిశ్రమ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నడికూడ



ప్రతీ మహిళ కుటీర పరిశ్రమ ఏర్పాటుచేసి మరికొంత మందికి ఉపాధి కల్పించాలని ఎంపీపీ అనసూర్య, జెడ్పీటీసీ సుమలతలు అన్నారు. మండల కేంద్రంలో సర్వోదయసంస్థ నాబార్డ్ వారి సహకారంతో మహిళలకు ఫుడ్ ప్రాసెసింగ్‌పై 15రోజుల శిక్షణలో మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రతి మహిళా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని కుటుంబ అభివృద్ధికి సహకారం చేసుకోవాలన్నారు. ఫుడ్ ప్రాసెస్ కావలసిన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఏపీఎం రమాదేవి ఐకేపీ నుండి స్టాల్స్ ఏర్పాటు చేసుకోవటానికి మహిళలకు రుణాలూ అందిస్తామని ప్రతీ మహిళా శిక్షణలో నైపుణ్యం సాధించాలని అన్నారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళల కోసం సర్వోదయ సంస్థ అనేక కార్యక్రమాలు శిక్షణలు ఇస్తుందని ఆ సంస్థను ప్రతీ ఒక్కరు అభినందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంఎస్ అధ్యక్షులు రాధ, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ రేణుక, సర్వోదయ సంస్థ సిబ్బంది చాపర్తి రవీందర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మా భూమి మాకే కేటాయించాలని వినతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



గతంలో డబ్బులుపెట్టి కొన్నభూమి,వారసత్వంగా వస్తున్న భూమిని కొంద రు వ్యక్తులు కలిసి అక్రమంగా పట్టా చేయించుకున్నారని ఆరోపిస్తూ చెన్నారావుపేట మండలం పుల్లయ్యబోడుతండా గ్రామ పరిధిలోని అజ్మీర తండా వాసు లు నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలంటూ తహశీ ల్దార్ బన్సీలాల్‌కు లిఖితపూర్వమైన నివేదిక అందజేశారు.వివరాల్లోకి వెళ్తే అజ్మీర తండా కు చెందిన దేవ్ సింగ్, బాలాజీ, స్వామి, రాజు, రెడ్యా, బిక్యా అను వ్యక్తులు కలిసి బానోతు భోజ్యా, చందా, కిషన్, రవి, వెంకన్న, చిన్న, రాము, లచ్చు, వాల్యా, కిషన్, రాజు, సంధ్యలకు కొంత భూమిని డబ్బులకు అమ్ముకున్నారు.అమ్మిన దాంట్లో తలో కొంత పట్టా చేయించి మరికొంత భూమిని దేవ్ సింగ్ తన భార్య పేరు మీద, స్వామిల పేరు మీద పట్టా చేయించుకుని అట్టి భూమికి రైతు బంధు, పంట రుణాలు అనుభవిస్తున్నారని అన్నారు.ధరణి కంటే ముందు సాదా బైనామ లు ఉన్నప్పుడు మనిషికి రూ.10 వేలు, ఫోటోలు, పహాణీలు తీసుకుని సదరు వ్యక్తులు అక్రమంగా పట్టాలు చేయించుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

అజ్మీరతండాలో ఇంటిస్థలాలు, వ్యవసాయ భూమి కలిపి దాదాపు 8 ఎకరాల భూమి వరకు కబ్జా అయినట్లు వారు ఆరోపిస్తున్నారు.తహశీల్దార్ స్పందించి విచారణ చేసి న్యాయం చేయాలని బాధితులు వినతిపత్రం లో పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో రమేష్, రవి, కిషన్, బాలి, మంజుల,సుగుణ,అఖిల్,చందా,మల్లి, భోజ్యా, ఈ ర్యా, కౌసల్య, వినోద, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మైనర్ పిల్లలకు మద్యం విక్రయించిన పర్వతగిరి మండలం లోని ఏనుగల్లు గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ పర్వతగిరి మండల కమిటీ వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసింది. పలు పత్రిక వార్త కథనాల ఆధారంగా ఈ పిర్యాదు చేయడం జరిగిందని ఎన్‌హెచ్‌ఆర్‌సీ కమిటీ మండల అధ్యక్షుడు గారే జయరాజ్, ప్రధాన కార్యదర్శి జేరిపోతుల వంశీకష్ణలు తెలిపారు. మైనర్లకు మద్యం విక్రయించడాన్ని తీవ్రంగా పరిగణించాలని, పర్వతగిరి మండలంలో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ వారిని కోరారు.

గౌడ విద్యార్థులకు నగదు ప్రతిభ పురష్కారాలు

నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలో ఎస్ఎస్సి,ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన గౌడ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తామని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్ ప్రకటించారు. సోమవారం గోపా హనుమకొండ జిల్లా కమిటీ విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ విద్యార్థులు 10వ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరములో అత్యుత్తమ మార్కులు సాధించిన వారిని నగదు, మెమోంటోలతోపాటు ఘనంగా సత్కరించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతిలో 9.8, 10 జీపీఎ వచ్చిన విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 950 పైన మార్కులు వచ్చిన విద్యార్థులు వచ్చే నెల జూన్ 4 సాయంత్రం 5గంటల వరకు హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ నందు మార్క్సమెమో, కులం సర్టిఫికెట్ జిరాక్స్ కలర్ ఫోటో జతచేసి అందించాలని, లేదా 98492 17566, 9704926210 నెంబర్లకు ఫోన్ చేసి పూర్తి వివరాలతో వాట్సప్ కు పంపగలరు కోరారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ గౌడ్, కోశాధికారి చిర్ర ఉపేందర్ గౌడ్, గోపా కాజీపేట మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు బత్తిని రాజేందర్‌గౌడ్, గౌని సాంబయ్య గౌడ్, ఏరుకొండ రమేష్ గౌడ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం ఈనెల 31 వరంగల్‌లోని అబ్బాస్ ఫంక్షన్‌హాల్‌లో జరుగును. ఈకార్యక్రమానికి గ్రామ, మండల పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు అందరూ 10:30 గంటలకు వరంగల్ లో జరిగే ప్రమాణ స్వీకారానికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ సోమవారం పిలుపునిచ్చారు.ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు భాస్కర్, నాయకులు నరకుడు రవీందర్, బొట్ల వెంకట సంతోష్, మణికంత తదితరులు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్‌కు తరలిన వీవోఏలు



నవతెలంగాణ-నెల్లికుదురు

ఐకేపీ వీవోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతు నెల్లికుదురు మండలం సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి వెళ్లినట్లు సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు, నిరవధిక సమ్మె ఇన్చార్జి నిమ్మకంటి ఇందిరా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేయడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరి మార్చుకోవాలని లెనియే ఎడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బహిరంగ సభకు తరలివెళ్లిన వారిలో సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లీ సైదులు వీవోఏల మండల గౌరవ అధ్యక్షులు బిర్రుయాకయ్య, మండల ఆదిలక్ష్మి, విజయలక్ష్మి, యాకమ్మ, రాము, శ్రీను, యాకాన్న, అశోక్, మంజుల, ఉపేందర్, ఉష, వివిధ గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-గార్ల

పోలీసుల బూటకపు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన కాంచనపల్లి అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని న్యూడెమోక్రసి జిల్లా గౌని ఐలయ్య పిలుపు నిచ్చారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో ఎన్‌డి ఆధ్వర్యంలో సోమవారం కాంచనపల్లి అమరవీరుల వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పేద ప్రజలను దోపిడీ నుండి విముక్తి చేయడానికి జరిగిన పోరాటంలో ఎందరో మహానుభావులు అసువులు బాశారని అన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకు, గిరిజనులకు అండగా ఉన్న ఎన్‌డి నాయకులను పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని ఆ ఘటనలో చనిపోయిన అమరవీరుల ఆశయంతో దోపిడీ లేని సమాజం నిర్మాణానికి ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ బూనారు. ఈ సభలో సర్పంచ్ కుసిని బాబురావు, నాయకులు గౌని మల్లేశం, మైబెల్లి, చంద్రయ్య, వెంకన్న, నయీం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు













నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై టీపీటీఎఫ్ అలుపెరుగని పోరాటం చేసిందని తొర్రూరు మండల శాఖ అధ్యక్షుడు కొలుపుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక టీపీటీఎఫ్ భవన్‌లో మండల శాఖ అధ్యక్షులు కొలుపుల శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్‌గా 2014 మే 29న ఆవిర్భవించినదని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల కొరకు అనేక పోరాటాలు చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేసిందని, 1996కు ముందు ఉపాధ్యాయుల బదిలీలు, పోస్టింగ్లను రాజకీయ జోక్యం అవినీతి లేకుండా కౌన్సిలింగ్ పద్ధతిలో నిర్వహించడానికి ప్రధాన కారణం ఏపీటీఎఫ్ అని అన్నారు. సామాజిక చైతన్యంతో తన వంతు బాధ్యతగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీలో ప్రభుత్వ విద్యారంగా న్ని కాపాడుటకు చురుకైన పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో బలమైన ఉపాధ్యాయ ఉద్యమాలను నిర్మించవలసిన అవసరం ఉందని బలంగా విశ్వసిస్తోందని, అందుకుగాను కలిసివచ్చే అన్ని సంఘాలతో ఉద్యమాలు నిర్మించడానికి ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉండి కృషి చేస్తోందన్నారు. 317 జీవో విషయంలో, పరస్పర బదిలీల విషయంలో, పదోన్నతులు, బదిలీలకు సంబంధించి ఆదర్శ, కేజిబివి సమస్యలపై ప్రాతి నిధ్యాలు చేయడమే కాకుండా, తనదైన శైలిలో పోరాటాలు చేస్తూ ముందుకు వెళ్తున్న సంఘం టీపీటీఎఫ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.హేమాద్రి, ప్రభాకర్, అనంతరెడ్డి, టి.రమేష్, కె.రమేష్, శ్రీనివాస్, రవీంద్ర కుమార్, జనార్ధన్ ,పవన్ కుమార్, ఎల్లగౌడ్, కుమార్, వీరన్న, ప్రవీణ్ కుమార్, అశోక్ పాల్గొన్నారు.

బయ్యారం : విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర కౌన్సిలర్ తండా సదానందం అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మండల రిసోర్స్ సెంటర్ వద్ద తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావదినోత్సవ కార్యక్రమం మండల శాఖ అధ్యక్షులు షేక్ మీరా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సీహెచ్.వేణుగోపాలరెడ్డి టీపీటీఎఫ్ జెండా ఎగర వేయడం జరిగింది. సదానందం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కన్నా తక్కువ నిధులు కేటాయించడం వల్ల తెలంగాణలో విద్యాభివృద్ధి వెనుకంజలో ఉన్నదని గతంలో ఫెడరేషన్ వ్యవస్థాపకులు సింగరాజు రామకృష్ణయ్య, చెన్నుపాటి లక్ష్మయ్య, మాణిక్యాంబరాలు లాంటి నాయకులు ఎందరో సంఘ స్థాపనకు హక్కును కల్పించి ఎన్నో ఇబ్బందులకు వచ్చి ఉద్యమాలను నిర్మించి సాధించుకున్న సదుపాయాలను నేటి ప్రభుత్వాలు కాలరాయడం విద్యారంగా అభివృద్ధికి ఆటంకం అన్నారు. జిల్లా కార్యదర్శి కొమిరె ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించే సమయం ఆసన్నమవుతున్నందున పాఠశాల విద్యా క్యాలెండర్‌ను ప్రకటించి పాఠశాల ప్రారంభం రోజున అన్ని రకాల పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్‌లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు బెల్లి లక్ష్మయ్య, రామనాథం, ఆర్.వెంకటేశ్వర్లు, వి.లింగరాజు, బయ్యారం వీరన్న, తీగల రమేష్, మౌలా, వెంకట స్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : పేరుకుపోయిన ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి మమ్మద్ మహబూబ్ అలీ అన్నారు. పదవ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ జండాను ఎంఆర్‌సి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మమ్మద్ మహబూబ్ అలీ మాట్లాడుతూ టీపీటీఎఫ్ నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం,అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు సోమ రవి, కార్యదర్శి ఈక ఆదినారాయణ, ఉపాధ్యక్షులు జి.నర్సయ్య, కోశాధికారి మమత, సంపత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా అందే విద్య ప్రతీ విద్యార్థిని ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అన్నారు. సోమవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, బలాస్టి రమేష్ సంయుక్తంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ పట్ల అలుపెరగని పోరాటం చేస్తూ, ప్రజల పక్షాన నిలబడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థలను, అందులో విద్యను అభ్యసించే విద్యార్థులను కాపాడుకుంటూ వస్తున్న ఏకైక సంస్థ ఫెడరేషన్ అన్నారు. జిల్లా కార్యదర్శి సోమ విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పాఠశాలల ప్రారంభం కంటే ముందే అందించాలన్నారు. అలా జరిగితేనే సకాలంలో పాఠ్యాంశాలు బోధించబడి, విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చీకటి.ఉపేందర్, సీనియర్ నాయకులు బి.రాజు, బి.అంజయ్య, బిక్షపతి మహబూబాబాద్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచకొండ. ఉపేందర్, సజ్జనం విద్యాసాగర్, నాయకులు వై.యాకయ్య, ఏ.గోవర్ధన్,మనోహర్,పి.రమేష్, కే వెంకటేశ్వర్లు, గణపురం. బిక్షపతి, గునిగంటి శ్రీనివాస్, ఎండి రఫీక్, బాబురావు,కోడెం శ్రీనివాస్, ప్రకాష్, బాలచందర్, కార్తీక్, నరేష్ పాల్గొన్నారు.

పెద్దవంగర : విద్యారంగం సమస్యలు, ఉపాధ్యాయ హక్కుల సాధన కోసం టీపీటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో టీపీటీఎఫ్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టీపీటీఎఫ్ జెండా ఎగురవేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య మాట్లాడారు. ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో తలపెట్టే ఉద్యమాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్ నాయక్, జిల్లా కౌన్సిలర్ సురేష్, సురేంద్ర కుమార్, వెంకటేశం, శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : ప్రభుత్వ విద్యారంగా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సైదులు పాషా, మండల ప్రధాన కార్యదర్శి సంఘు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు బాలు అధ్యక్షతన పదవ ఆవిర్భావ దినోత్సవం సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను,ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించుటకు హైకోర్టులో ఉన్న స్టేను ఎత్తివేసేలా ప్రభుత్వం కృషి చేసి బదిలీలను పాఠశాలల పునఃప్రారంభంలోగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యులు ఎం.రవి, జే.రాజు, కే. నవీన్, ఎస్.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌సీ ప్రకారం వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-గార్ల

గ్రామ పంచాయతీలలో వెట్టి చాకిరీ చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు పిఆర్‌సి ప్రకారం 19 వేల రూపాయలు వేతనాలు చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక ఎంపీడీవో రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త చెదారం, మురికి కాలువల మధ్య, ఈగలు, దోమల మధ్య తమ ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి చాలీచాలని వేతనాలతో పని చేస్తూ కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇకనైనా మా వేతనాలు పెంచుతారని ఆశపడిన కార్మికులకు నిరాశేమిగిలిందని దశాబ్ద ఉత్సవాలలో పారిశుద్ధ్య కార్మికులను' సఫాయన్నా నీకు సలాం అన్న అని గౌరవించాలని, ఉత్తమ పారిశుధ్య కార్మికులను గుర్తించి సన్మానించాలని సీఎం కేసీఆర్ ప్రకటిస్తున్నారనిగౌరవించి, సన్మానం చేస్తే కడుపు నిండుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులను గౌరవించి, సన్మానించాల్సిందే కానీ ప్రభుత్వానికి వారి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పిఆర్‌సి పెంచి ఇతర సమస్యలు పరిష్కరించాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,పంచాయతీ సిబ్బంది వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్‌ను ఏర్పాటు చేయాలని, దాని నుండే గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని, 2011 జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రస్తుత జనాభా ప్రాతిపదికన గ్రామపంచాయతీ కార్మికులను నియమించాలని, ప్రతీ నెల రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, వివిధ కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించి పంచాయతీ అసిస్టెంట్‌గా నామకరణం చేయాలని, ప్రతీ వర్కర్‌కు 5 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం, ప్రమాద భీమా 10 లక్షలు,చనిపోతే దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు చెల్లించి, రిటైర్మెంట్ బెనిఫిట్‌గా 5 లక్షలు చెల్లించి, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు పి.దాసు, జీ.కిషన్, రాందాసు, కుమార్, అశోక్, సత్యనారాయణ, మోహన్ తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య




నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన మండల విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. వడగండ్ల వర్షానికి ఒకవైపు రైతులు నష్టపోగా, మరోవైపు తాలు పేరుతో ధాన్యం కొనుగోలు చేయకుండా మిల్లర్లు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికీ రైతులు ధాన్యం విక్రయించేందుకు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ఉపాధి కూలీలను ఉపాధి పనులకు వెళ్లనీయకుండా బీఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనాలకు తరలించడం సరైనది కాదన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధిని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగు రాములు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రచారం చేపట్టాలన్నారు. దేశంలో మోడీ పాలన 9 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఈనెల 30 నుండి వచ్చేనెల 30వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలను కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వచ్చే ఎన్నికల్లో డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో బూత్ కమిటీలను పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సాయిని రవి, సోషల్ మీడియా కన్వీనర్ కట్టోజు భాస్కర్, తలారి సోమయ్య, జాటోత్ సఖ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చిన్నగూడూరు



విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు విద్యుత్ ఏఈ నవ్యకు వినతిపత్రం అందించారు. సోమవారం మండల కేంద్రంలోని ఏఈ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు గంగన్న గ్రా మపంచాయతీ కారోబార్ సత్యహరి సమస్యలు పరిష్కరించాలని కోరారు. వర్షా కాలం రానున్న సందర్భంగా గ్రామంలో లూజ్ వైర్లు సరిచేయాలని, ఒరిగిన స్తంభాలు తీసి నూతన కరెంటు స్తంభాలు వేయాలని, పలు సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఏఈ నవ్య స్పందిస్తూ పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

హై లెవల్ బ్రిడ్జి నిర్మించి హామీ నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-గార్ల



మండలంలో ప్రధాన సమస్యగా ఉన్నటువంటి రాంపురం పాకాల ఏటి చెక్ డ్యాం పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి హామీ నిలబెట్టుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో వెంకట నర్సమ్మ అధ్యక్షతన సోమవారం జరిగిన మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంకు ఏండ్ల తరబడి పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే,ఎంపీలు,మంత్రులు ఎన్నో సార్లు హామీలు ఇచ్చారు కానీ హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యారని దుయ్యబట్టారు. సిపిఐ ఆద్వర్యంలో అనేక ఉద్యమాలు చేశామని,ప్రజల సమస్య అయినటువంటి ఈ ప్రాంత బ్రిడ్జి నిర్మాణ సమస్య పరిష్కారం కోసం మరో కొత్త ఉద్యమం తీసుకువస్తామని అన్నారు. ఏప్రిల్‌లో బ్రిడ్జి పనులు ప్రారంభిస్తామని చెప్పారని.ఏప్రిల్ నెల పోయి మే నుండి జూన్ వస్తుందని ఈలోగా మళ్లీ వర్ష కాలం వస్తున్న బ్రిడ్జి పనులు ప్రారంభం చేయలేదని ఎద్దేవా చేశారు.బ్రిడ్జి నిర్మాణంకు పెద్ద ఎత్తున జరిగే ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయ కార్యదర్శులు కృష్ణమూర్తి, రాగం రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్, దూపాటి జనార్ధన్, ఖైరోజు శ్రీనివాస్, జ్యోతి, దారావత్ వీరన్న, శివ, రమేష్, నాగయ్య, నాగరాజు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం శక్తితో ఎదగాలి : ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

యువత స్వయం శక్తితో ఎదిగేందుకు పట్టుదలతో ముందుకెళ్లాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఆయన సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా మహాదేవ్ డిమార్ట్‌ను జడ్పిటిసి మేకపోత శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఎంతో ఓపిక ఉండాలని పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాలకు చేరి ముందుకు సాగేందుకు గట్టి సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. యువత ఎదిగేందుకు స్వయం శక్తి ఎంతో అవసరమని అన్నారు. అందులో భాగంగా మహాదేవ్ డీమార్ట్‌ను ఎంచుకొని ముందుకు సాగడం వల్ల నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడిచేందుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో గంగమ్మ తల్లి పండగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని గంగమ్మ పండగ సందర్భంగా మొక్కులు మొక్కినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, స్థానిక ఎంపిటిసి వేన్నాకుల వాణి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, జిల్లా రైతు కో-ఆర్డినేటర్ బాలాజీ నాయక్, మండల కో-ఆర్డినేటర్ కాసు వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు, నాయకులు ఆదిరెడ్డి మహాదేవ, డిమార్ట్ ప్రొపైటర్ సవీన్ బృందం తదితరులు పాల్గొన్నారు.



పల్లె ప్రగతి పనులతో గ్రామాల అభివృద్ధి : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



పల్లె ప్రగతి పనులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా పాలకుర్తిలో నిర్మించిన వైకుంఠ ధామాన్ని సోమవారం సర్పంచు వీరమనేని యాకాంతరావు ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. పాలకుర్తి గ్రామానికి చెందిన అనుముల ఎల్లారెడ్డి పోచమ్మ గుడికి ఐదు లక్షల రూపాయల విరాళం ప్రకటించడంతో మంత్రి ఎర్రబెల్లి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో ప్రతి గ్రామంలో వైకుంఠ దామాలతో పాటు నర్సరీలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామని తెలిపారు.పల్లె ప్రగతితో గ్రామాలు అభివృద్ధి చెందాయని పల్లె ప్రగతిలో చేపట్టిన అభివృద్ధి పనులతో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అనేక అవార్డులు ఇచ్చిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైకుంఠ దామాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాలకుర్తి వైకుంఠ ధామంలో శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తవుటం అశోక్‌ను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుష్కూరి శ్రీనివాసరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, ఎంపీటీసీలు కమ్మగాని పుష్పలీల, ఎడవెల్లి పురుషోత్తం, గ్రామపంచాయతీ కో-ఆప్షన్ సభ్యురాలు సలేంద్ర రమ సోమన్న, వార్డు సభ్యులు బెల్లి అనిత యుగంధర్, కమ్మగాని మంజుల మధు, కమ్మగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాటం చేస్తే అరెస్ట్ చేస్తారా..?

వీవోఏల సంఘం



నవతెలంగాణ-నెల్లికుదురు

మా వీవోఏల సమస్యలు శాంతియుతంగా పరిష్కరించాలని హక్కుల కోసం పోరాటం చేస్తుంటే పోలీసులచే ప్రభుత్వం ఆక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని వీవోఏలు నసీహత్ వేగం శ్వేత, దేవీ, ఉమ, హైమావతి ప్రభుత్వం పైమండిపడ్డారు. సోమవారం మా సమస్యలు పరిష్కరించాలని ఛలో హైదరాబాద్ వెళుతున్న క్రమంలో మమ్ములను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించాలని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా గ్రామాలలో ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అమలుపరుస్తూ మహిళలకు అండదండలుగా ఉంటూ ప్రతీ అధికారికి అందుబాటులో గ్రామ పంచాయతీల వద్దకు వచ్చి పలు పథకాలను ప్రజలు తీసుకెళ్లి అవగాహన కల్పిస్తూ గ్రామాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశామని, చాలీచాలని వేతనాలతో మా కుటుంబ సభ్యులు జీవనం కొనసాగించేందుకు ఇబ్బందిగా ఏర్పడిందని మాకు ఉన్నటువంటి సమస్యలు అయినా సర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఐడి కార్డులు ఇప్పించి బీమా సౌకర్యం కల్పిస్తూ సమాన పనికి సమాన వేతనం లెక్క ప్రకారం నెలకు 26 వేల రూపాయల వేతనాన్ని తక్షణమే అమలు చేయాలని శాంతియుతంగా పోరాటాలు చేస్తున్న క్రమంలో మమ్ములను అన్యాయంగా ఈ ప్రభుత్వం పోలీసులు చేత అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అక్రమ అరెస్టు చేస్తే ఆగిపోతుందా..? అని వారు ప్రశ్నించారు.సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడుతామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తక్షణమే మా సమస్యలను పరిష్కారం దిశగా తీసుకెళ్లాలని కోరారు. లేని యెడల మహిళల అందరిని కలుపుకొని సంఘీ భావం తెలిపిన ప్రతి ఒక్కరి కలుపుకొని ఏదో ఒక రకమైన ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా మా సంఘ నాయకులను పిలిపించుకొని ప్రభుత్వం చర్చించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



ఓటర్ జాబితా సిద్ధం చేయాలి

తహసీల్దార్ అశోక్ కుమార్

నవతెలంగాణ-గూడూరు

ఓటర్ జాబితాకు సర్వం సిద్ధం చేయాలని తహసీల్దార్ ఎం.అశోక్ కుమార్ బిఎల్ఓలకు సూచించారు. సోమవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఎల్ఓలకు పలు సూచనలు ఇచ్చారు. ఈనెల 21 నుండి వచ్చే నెల 21 వరకు జరుగుతున్న ఓటర్ జాబితా పరిశీలన క్షుణ్ణంగా చేయాలని ఆదేశించారు. డబుల్ పేర్లు నమోదు అయిన ఒకటి తొలగించాలని, వివాహాలు చేసుకుని వెళ్లిన వారిని తొలగించాలని, లిస్టు ఆధారంగా ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలని సూచించారు. ఎక్కడైనా ఎలాంటి సమస్యలు తలెత్తితే నేరుగా తమ దృష్టికి తీసు కురావాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, ఆర్ఐ మల్లయ్య, సర్వేర్ భాస్కర్, బిఎల్వోలు పాల్గొన్నారు.

తుమ్మ కొమ్ము గిరిజన కవిత్వం పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-గూడూరు

గిరిజన సంస్కృతి సాంప్రదాయాల కవిత్వ రూపంలో తుమ్మ కొమ్ము గిరిజన కవిత్వం పుస్తకాన్ని హైదరాబాదులో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ క్రిస్టియానో జెడ్ చోంక్తు చేతుల మీదుగా ఆవిష్కరించారు. మండలంలోని అత్యంత మారుమూల ప్రాంతమైన మట్టేవాడ గ్రామపంచాయతీ దొరవారి తిమ్మాపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పెనుక ప్రభాకర్ రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన సంస్కృతి సాంప్రదాయాన్ని కవిత్వ రూపంలో రాయడం అభినందనీయమని, ఇంకా మునుముందు అనేక గిరిజన సాహిత్యం రాయాలని కవి పెనుక ప్రభాకర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మంకిడి బుచ్చయ్య, ఐలబోయిన వీరయ్య, ముయ్యబోయిన వెంకన్న, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండల కేంద్రం రేషన్ డీలర్ సంఘం నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సాల్వాపూర్ గ్రామ రేషన్ డీలర్ గూడెం తిరుపతి ఇమ్మడి రాజేష్ ఖన్నాను ఎన్నుకున్నట్లుగా రేషన్ డీలర్‌లు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో గతంలో ఉన్న కమిటీ కాలం ముగియడంతో నూతన కమిటీని ఎన్నుకోవడానికి మండల పరిధిలోని గ్రామాల రేషన్ డీలర్లు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. కోశాధి కారిగా బి.పుణ్యవతి, కార్యదర్శిగా ఎం.కృష్ణవేణి పోచన్నపేట, ముఖ్య సలహాదా రులుగా జిల్లా బుచ్చయ్య బచన్నపేట, చల్ల రాజిరెడ్డి, ప్రసన్న, పోలోజు విజయ లక్ష్మిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-బయ్యారం

మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చలపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మౌనిక అధ్యక్షతన నిర్వహించనున్న సర్వసభ్య సమావేశంకు మండల స్థాయి అధికారులు తమ పూర్తి నివేదికతో సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో చలపతిరావు పేర్కొన్నారు.

రామాలయానికి సిమెంటు బెంచీలు బహూకరణ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయానికి కీర్తిశేషులు కందికొండ జంపాలు గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు కందికొండ వెంకటేశ్వర్లు. కవిత. దంపతులు ఆలయానికి రెండు సిమెంట్ బల్లలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్. హర్షవర్ధన్. సాయి వర్ధన్. తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

ములుగు, భూపాలపల్లి

మంగళవారం 30 మే 2023

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ



నవతెలంగాణ -ములుగు

ములుగు కేంద్రానికి చెందిన బల్గురి సాంబయ్య ఇటీవలే మరణించగా సోమవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లేల భరత్ కుమార్,పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్,ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి,జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్ష పతి,ఓరుగంటి అనీల్, బొడ సతీష్, సజన్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు విజయవంతం చేయాలి

జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి


నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్దిఉత్సవాలు జూన్ 2 నుంచి 22 వరకు మూడు వారాల పాటు జరగనున్నాయని, ప్రజల, వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్ష సమావేశ నిర్వహించి ఎస్పి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు మూడు వారాల పాటు సాగే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను' జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తూ విజయవంతం చేయాలని అన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా, భద్రత పరమైన ఏర్పాట్లను చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పోలీస్ శాఖ నిర్వహించే సురక్ష దినోత్సవం మరియు తెలంగాణ రన్ కార్యక్రమాలను విజయవంతం అయ్యేలా కార్యచరణ రూపొందించాలని అన్నారు. జూన్ 4న ఆదివారం - సురక్షా దినోత్సవం, పోలీసుశాఖ సాధించిన ఘనతలను, విజయాలను ప్రజలకు తెలియజేసే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పోలీసు జాగిలాలు వివిధ నైపుణ్యాల గురించి ప్రదర్శన, పెట్రోలింగ్ కార్స్, బ్లూ కోర్స్, వెహికిల్స్ తో ర్యాలీ నిర్వహించాలని ఆదేశించారు. జూన్ 12న తెలంగాణ రన్.. జిల్లా లోని రెండు నియోజకవర్గ కేంద్రాల్లో పోలీసు శాఖ నేతృత్వంలో ఉదయం 6గంటలకు తెలంగాణ రన్ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ వి. శ్రీనివాసులు, అదనపు ఎస్పి ఏఆర్ వి శ్రీనివాస్, కాటారం డిఎస్పీ జీ రామ్ మోహన్‌రెడ్డి, జిల్లా పరిధిలోని ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పిటిషన్ల పై విచారణ జరిపి చట్ట పరంగా న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

వద్దిరాజు రవిచంద్ర రూ.10 లక్షలు ఆర్థికసాయం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి మున్నూరు కాపు నిత్యాన్న సత్రం భవన నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజ్ రవిచంద్ర తనవంతుగా రూ.10 లక్షలు సోమవారం ప్రకటించి ఉదారత చాటుకున్నారు. కాళేశ్వర మున్నూరుకాపు సత్రం ట్రస్టు సభ్యుల తరఫున, తెలంగాణ మున్నూరుకాపు కుల సంఘాల తరఫున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వద్దిరాజ్ రవిచంద్ర పేరు మీద కాళేశ్వరం మున్నూరుకాపు సత్రంలోని 9, 18వ రూమునునిర్మించి కేటాయిస్తామని ట్రస్ట్ సభ్యుడు ఫండ్ రైజింగ్ ఛైర్మెన్, మహదేవపూర్ మండల అధ్యక్షుడు సాగర్ల రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ బండి సంజీవ్, వైస్ ఛైర్మన్ చింతపండు మహేందర్, ట్రెజరర్ ముకుంద అనిల్, జనరల్ సెక్రటరీ రమేష్ పాల్గొన్నారు.

మహిళా రెజ్లర్ల అక్రమ అరెస్టులు ఖండించాలి

మాలభేర రాష్ట్ర న్వీనర్ పీక కిరణ్

నవతెలంగాణ -మహాముత్తారం

మహిళా రెజ్లర్ల అక్రమ అరెస్టులను ఖండించలని పీక కిరణ్ అన్నారు. సోమవారం మహా ముత్తారం మండల కేంద్రం లో పత్రిక విలేకరుల సమావేశంలో మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్ మాట్లాడారు.. మహిళా రెజ్లర్లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆల్ ఇండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నెల రోజులకు పైగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరవధిక ఆందోళన సాగిస్తున్నారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయకుండా కాపాడుతున్న కేంద్రప్రభుత్వం నిరంకుశ చర్యలను నిరసిస్తూ తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పతకాలు సాధించిన వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్ వంటి ఎంతోమంది క్రీడాకారులు ముందు వరుసలో నిలబడి మహిళా క్రీడాకారులుగా, అథ్లెట్లుగా తాము ఎదుర్కొంటున్న లైంగిక వేధింపుల్ని, అవమానాల్ని దారుణ పరిస్థితుల్ని బహిరంగంగా వివరిస్తున్నారు. అంతర్జాతీయ క్రీడా వేదికల్లో పతకాలు సాధించినప్పుడు అదంతా తమ ఘన కీర్తిగా, దేశ ప్రతిష్ఠగా చాటుకుంటున్న క్రీడా సమాఖ్యలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు మహిళా క్రీడాకారులు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి చెప్పినప్పుడు దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. బాధితులని నోరెత్తకుండా చేస్తూ నిందితుల్ని కాపాడడానికి ఎంతకైనా తెగిస్తున్నారు. దాడులకు, బెదిరింపులకు పాల్పడుతున్నారు. అవమానిస్తూ, వేధిస్తూ, నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు.తమకు న్యాయం చెయ్యాలని కోరుతూ నూతన పార్లమెంటు భవనం వద్దకు వెళుతున్న మహిళా రెజ్లర్లను, మద్దతుగా వస్తున్న వారిని పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకుని అక్రమ అరెస్టులు సాగించారు. బ్రిజ్ భూషణ్ పై ఎలాంటి చర్యా తీసుకోకుండా కాపాడుతున్న పాలకులు మహిళా రెజ్లర్ల పట్ల అనుసరిస్తున్న ఈ దారుణ వైఖరిని ఖండించాలన్నారు.

అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరు రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అనుమతి లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరు రాజు డిమాండ్ చేశారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవైట్ కార్పొరేట్ విద్యాసంస్థల లో కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. సరైన అనుమతులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ప్రైవైట్ కార్పొరేట్ విద్యాసంస్థలు యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విచ్చల విడిగా ఇంటి ఇంటికి తిరిగి అడ్మిషన్లు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా లో ఉన్న విద్యాశాఖ అధికారులు పటించు కోకుండా కమిషన్ల మంతులో మునిగి తేలుతున్నారని ఆరోపించారు. జిల్లా లో ఉన్న వివిధ మండలాల్లో ఉన్న ప్రమైరి పాఠశాల లో కనీస మౌలిక వసతులు లేకుండా అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించకుండా డిగ్రీ చదివిన వారికి విద్యార్థులను అడ్మిషన్ ఇప్పిస్తే మీకు మా పాఠశాలలో ఉద్యోగం గ్యారెంటీ అంటూ విద్యార్థులను అడ్మిషన్ చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లి దండ్రుల మధ్య పోటీ పెట్టి వారి రక్తన్నీ డబ్బు రూపం లో గుంజూ కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేని కనీసం మౌలిక సదుపాయాల లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవైట్ కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమర శిల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

వైద్యారోగ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పర్యటన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్, బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వైద్య ఆరోగ్య, గ్రామపంచాయతీ సిబ్బంది సోమవారం పర్యటించారు. పెద్దలు, పిల్లలకు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్తే పలుచని కాటన్ దుస్తుల్లు ధరించి తలకు రుమాలు, క్యాప్ ధరించాలని, తగు పాణీయాలు తీసుకోవాలన్నారు. అలాగు డయేరియా మలేరియా, డెంగీ, చికెన్ గున్య, తదితర వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఏ స్వామి, హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమణయ్య, ఏఎన్ఎంలు వై హేమలత,యం వెంకటమ్మ గ్రామకార్యదర్శులు సమ్మయ్య, రాజ్ కుమార్, అంగన్వాడీ వర్కర్ సత్యవాణి, వెంకటలక్ష్మి ఆశ వర్కర్ రుద్ర, శైలజ, మాధవి ప్రేమలత , గ్రామస్తులు పాల్గొన్నారు.

అందుబాటులో లేని లారీలు, ఆందోళనలో రైతులు

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నరేష్‌కుమార్

నవతెలంగాణ - ములుగు

లారీలు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్ అన్నారు.బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నం మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్, జిల్లా ఇంఛార్జి మైస సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ వర్మలు, పట్టణ అధ్యక్షులు రఘువీర్ లు సోమవారం ఇంచేర్ల సమీపం లోని వరి కల్లాలను సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల పక్షాన నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. వరి కోసి పదిహేను రోజులు గడుస్తున్నా కూడా కాంటాలు పెట్టడం లేదని, కొంత మంది రైతుల వడ్లు కాంటాలు పెట్టిన తరువాత 7 రోజుల వరకు కూడా, లారీలో అందుబాటులో లేవని, కల్లాలోనే వడ్లు నిలువ ఉంటున్నాయని, తద్వారా అకాల వర్షాలు పడి, వడ్లు తడిసి పోతున్నాయని ఆదేదన చెందారు. వీటన్నిటికీ తోడు 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీసం పెట్టుబడి వెళ్ళే దారుణ పరిస్థితిలో రైతులు ఉన్నారని అన్నారు. కల్లాల్లో వడ్లు కాంటాలు పెట్టిన తరువాత ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. వాటిని గోదాములకు, రైసు మిల్లర్లకు తరలించే భత్యత ఐకెపి అప్పగించాలని డిమాండు చేశారు. వడ్లు కల్లాలో నిలువ వుండటం వల్ల లారీలు అందుబాటులో లేకపోవటం వల్ల, రైతులు అకాల వర్షాల భయం తో 5 నుంచి 6 వేల రూపాయలు అదనంగా చెల్లించి వడ్లు పంపుతున్నారని, తద్వారా అదనపు ఖర్చు అవుతుందని అన్నారు. వ్యవసాయశాఖ అధికారులు లారీ యజమానులతో మాట్లాడి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తెలంగాణ రాష్ట్రాన్ని అప్పు కుప్పగా మార్చిండు : బీజేపీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు కన్నం యుగేందర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని అమ్మ గార్డెన్ లో మండల అధ్యక్షులు చెవ్వ శేషగిరి అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుటుంబ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ సంక్షేమ పథకాల పేరుతో ప్రతి గడపకు వెళ్లాలని కార్యకర్తలు ఆరు నెలలు ఉద్యమంలో సైనికుల్లా పనిచేయాలన్నారు. బూత్‌స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రాంచంద్రారెడ్డి, వెన్నం పల్లి పాపన్న నాయకులు రవిందర్ రెడ్డి, రాజయ్య, శ్రీనివాస్, రామకష్ణ, రవి, రవిందర్, వేణుగోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో పైడాకుల అశోక్ పర్యటన

నవతెలంగాణ-గోవిందరావుపేట



ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి హెూదాలో పైడాకుల అశోక్ కుమార్ మంగళవారం మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్ మీడియాకు సోమవారం తెలిపారు. మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన వాస్తవ్యుడైన పైడాకుల అశోక్ కుమార్ తొలిసారిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హెూదాలో మండల కాంగ్రెస్ సమావేశంలో పాల్గొనబోతున్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు గోవిందరావుపేట మండల అనుబంధ సంఘ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులు, యూత్ నాయకులు, మహిళ నాయకురాళ్లు అందరూ హాజరయి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా అశోక్ పర్యటన ఎంతో ప్రాధాన్యతను సంతరించుకోనుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. తొలిసారిగా అధ్యక్షుని హెూదాలో హాజరవుతున్న అశోక్‌ను అపూర్వ స్వాగతంతో ఆహ్వానించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుపుతున్నారు

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గణపురం

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ అభినవ్ పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 10న నేషనల్ మెగా లోక్ అదాలత్ భూపాలపల్లి కోర్టులో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్) రాజి చేసుకునేందుకు జూన్ 01 నుండి జూన్ 10 వరకు రెండు పార్టీలు కోర్టుకు హాజరై నట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. యాక్సిడెంట్ కేసులు.కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, భూతగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు తదితరవి లోకదాలత్‌లో రాజి చేసుకుని కేసును క్లోజ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని భూపాలపల్లి కోర్టు కు హాజరు కావాలన్నారు

మహాముత్తారం : జూన్ 10న జరగబోవు జాతీయ లోక్ ఆధాలత్ ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మహముత్తారం ఎస్సై దాసరి సుధాకర్ ప్రజలకు తెలిపారు. లోక్ అదాలత్ భాగంగా క్షణికావేశంలో ఎవరైనా కొట్టుకున్న తిట్టుకున్న భూతగాదాలున్న కేసులను రాజీ ద్వారా కోర్టులో పరిష్కరించుకోవాలన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో2023-2024 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరాలనుకునే దోస్త్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ రహత్ ఖాన్ తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు కళాశాలలో చేరాలని అధ్యాపక బృందం సోమవారం బేగ్లూరులో విద్యార్థులను కలిసి కళాశాల ప్రాముఖ్యతపై వివరించారు. విద్యార్థులు జూన్ 10వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, జూన్ 11వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలన్నారు. జూన్ 16వ తేదీన సీట్ అలాట్మెంట్ ఉంటుందని చెప్పారు. పూర్తి వివరాలకు కళాశాలలో దోస్త్ కన్వీనర్ వి రమేష్ సంప్రదించి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-గణపురం

ఉచిత డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీ నరసింహారావు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుండి భూపాలపల్లి, రేగొండ, శాయంపేట మండలాల్లో విజయవంతంగా పూర్తి చేసుకుని ఇప్పుడు జిఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణ కోసం ఈనెల 31న జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణంలో అప్లికేషన్స్ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల యువత ఆధార్ కార్డు, టెన్త్ మెమో జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు తీసుకొని రావాలన్నారు. డ్రైవింగ్ నేర్చుకున్న అనంతరం వారికి లైసెన్సులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

నేడు ఎల్డీఎం సమావేశం : కాంగ్రెస్

నవతెలంగాణ -తాడ్వాయి

నేడు మంగళవారం నిర్వహించే లీడర్ డెవలప్మెంట్ మోబిలేషన్ (ఎల్డీఎం) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి , ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్, డాక్టర్ అనిల్ హాజరవుతారని, మండలంలోని ప్రముఖ నాయకులు సర్పంచులు, ఉపసర్పంచ్ లు, సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్లు, ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

వీఎవోపై వివక్షత పట్ల జిల్లా అధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-చిట్యాల

గ్రీవెన్స్ సెల్లులో ఆర్డీవో ని కలిసిన సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని గాంధీ గ్రామైక్య సంఘం వివోఏ గా మారపల్లి రమాదేవి జనవరి 11న ఎన్నికైంది. ఐదు నెలలుగా మండల సమాఖ్యలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ మండలస్థాయిలో కానీ జిల్లా స్థాయిలో కానీ మారపల్లి రమాదేవి పేరును నమోదు చేయకుండా ఐదు నెలలుగా వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇవిషయమై మండల అధికారులపై చర్య తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు డిఆర్‌డిఓ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన అధికారులు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్టు మారపల్లి మల్లేష్ తెలిపారు.

నాయి బ్రాహ్మణ కల్యాణ కట్టల రాష్ట్ర కమిటీ ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షులుగా అన్నం మోహన్ కుమార్ ఎన్నిక

నవతెలంగాణ- ములుగు



రాష్ట్ర కళ్యాణ కట్టల కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా ములుగు జిల్లా చెందిన అన్నంమోహన్ కుమార్ ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నాయి బ్రాహ్మణ జిల్లాల అధ్యక్షులు అందరు కలిసి రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం నరసింహులు (కామారెడ్డి జిల్లా)ను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ముల్కనూరి కర్ణసాగర్ (భూపాలపల్లి)ను , రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎస్‌రమేష్ జగిత్యాల ను, రాష్ట్ర కార్యదర్శిగా నరసింహ(రంగారెడ్డి)ను, ఏళ్లం(కరీంనగర్ జిల్లా)ను, సహాయక కార్యదర్శిగా శ్రీరామ్ (జనగాం జిల్లా)ను, ఏసు (మెదక్ జిల్లా)ను,వీరేశం (నిజామాబాద్) జిల్లాను, ఎన్. మల్లేశం (మహబూబ్నగర్ జిల్లా)ను, ఎం ఎల్లయ్య (కామారెడ్డి జిల్లా)ను ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎం కుమారస్వామిని (ములుగు జిల్లా) సహాయ కోశాధికారిగా కె నర్సయ్యను(వరంగల్ జిల్లా), మల్లేష్ (వికారాబాద్ జిల్లాను) ఎన్నుకోవడం జరిగినది.కార్యవర్గ సభ్యులుగా: వీరేశం (బోధన్), మల్లేష్ (మహబూబ్నగర్) ఎల్లం (కామారెడ్డి),రమేష్ (జగిత్యాల), శ్రీనివాస్ (సిరిసిల్ల జిల్లా) ను తదితరులు ను రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయి బ్రాహ్మణ సోదరులందరూ కలిసి నాయి బ్రాహ్మణ రాష్ట్ర కళ్యాణ కట్టలకమిటీని ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కళ్యాణ కట్టల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అన్నంమోహన్ కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ కళ్యాణకట్టలలోని నాయి బ్రాహ్మణుల సమస్యలపై నిత్యం పోరాడుతానని చెప్పడం ఆయన చెప్పారు..

ములుగు జిల్లాలో జూన్ 8,9,10న ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి

నవతెలంగాణ- ములుగు



జూన్ 8,9,10 తేదీలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రములో ఉత్పత్తుల ఆహార మేళా (ఫిష్ ఫుడ్ ఫెస్టివల్)ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఈ మేళాలో (10) స్టాల్స్‌ను ఏర్పాటు చేసి వివిధ రకాల చేపల, రొయ్యల ప్రత్యేక వంటల కార్యక్రమము నిర్వహించబడుతుం దన్నారు. వంటకాల్లో అనుభవం ఉన్న, ప్రత్యేకంగా శిక్షణ పొందినవారు ఈ కార్యక్రమస్త్రలో పాల్గొంటారని, ప్రభుత్వం చే సూచించబడిన స్టాల్స్ ఏర్పరుచుటకు ముందస్తుగా జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో ధరఖాస్తులను సమర్పించాలని అన్నారు. ఎన్ఐటిహెచ్ఎం నందు శిక్షణ పొందిన మహిళలు-ఇట్టి కార్యక్రమంలో భాగంగా ముందుగా మన జిల్లా తరుపున 15 మంది మహిళలు సంఘాల సభ్యులు (నల్లగుంట, జాకారం గ్రామం) నుండి ఎన్ఐటిహెచ్ఎం, హైదరాబాద్ కి ట్రైనింగ్ కి పంపించడం జరిగిందన్నారు. మహిళా మత్స్యకారులు, మహిళా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల వారు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, మత్స్యకార కమ్యూనిటీకి చెందినవారు,ఆసక్తి గల ఔత్సాహికులతోపాటు ప్రతి చోట విజయ డెయిరీ ఉత్పత్తులతో కూడిన స్టాల్ ను కూడా ఏర్పాటు చేయబడు తుందన్నారు. ఫెస్టివల్‌కు వచ్చే వినియోగదారులకు ఆహ్లాదాన్ని పంచే విధంగా మూడు రోజులపాటు సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహించబడతాయని, రాష్ట్ర పండుగను తలపించే విధంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారి చేసిందన్నారు. ములుగు జిల్లాకు చెందిన మత్స్యకారులకు, ప్రజలకు మత్స్యశాఖ ములుగు తరపున అందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు.

అంకన్న గూడెం (పూజారి గూడెం) పెసా గ్రామసభ నిర్వహించాలి

కలెక్టరేట్ ఎదుట గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ- ములుగు



ఇసుక సొసైటి గ్రామ సభను వెంటనే జరిపించాలంటూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. జిల్లాలోని వెంకటాపురం మండలం అంకన్నగూడెం (పూజారి గూడెం) గ్రామంలో జరగవలసిన పీసా గ్రామసభను వాయిదా వేయడంపై తుడుం దెబ్బ నాయకులు, గ్రామస్తులు జిల్లా కేంద్రంలోని సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు పీసా గ్రామ సభలను వాయిదా వేస్తూ అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారంటూ తుడుం దెబ్బ ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య, ఐటిడిఏ పిఓ అంకిత్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు యాసం రాజు మాట్లాడుతూ వెంకటాపురం మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని అంకన్నగూడెం పీసా క్లస్టర్ పూజారి గూడెం పీసా గ్రామసభ అర్హత కలిగిన శ్రీ కొమ్మలమ్మ గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కు సంబంధించిన సొసైటీ ఈనెల 27వ న జరగాల్సిన గ్రామసభను అధికారులు వాయిదా వేయడం అమానుషమని అన్నారు. ఉన్నతాధికారుల సమాచారం మేరకు శనివారం రోజున స్థానిక పాఠశాల ఆవరణకు గిరిజనులు చేరుకొని అదికారుల కొసం ఎదిరి చూస్తూండా ముందస్తు సమాచారం లేకుండానే గ్రామసభను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించి ఆదివాసి గిరిజన పట్ల చోద్యం చేస్తున్నారన్నారు. గిరిజన సొసైటీ గ్రామసభలను వాయిదా వేయడానికి పని కట్టుకుని కొండూరి రమేష్ బాబు, బట్టు శీను, ముత్యాల్‌రావు అనే ముగ్గురు వ్యక్తులు స్వలాభం కోసం గిరిజన సొసైటీల సమావేశాలను వాయిదా వేస్తూ సొసైటి ఆదాయానికి గండి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా శాఖ అధికారులు స్పందించి శ్రీ కొమ్మలమ్మ గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యూచువల్ కోఆపరేటివ్ సొసైటీ పీసా గ్రామ సభలను జరిపించి సొసైటీ నిర్వహణ జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదికారులను కోరారు. దీనికి స్పందించిన కలెక్టరేట్ అతి త్వరలో అదికారులతో చర్చించి గ్రామ సభ నిర్వహణ చేసి గిరిజన సొసైటీలకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తుడుం దెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది రూ.లక్ష16వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఇటీవల ప్రమాదానికి గురై మృతి చెందిన వైద్య శాఖ సిబ్బంది శివశంకర్ కుటుంబానికి లక్ష 16 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ శాఖ ఉద్యోగులు సోమవారం అందించారు. మండలంలో చల్వాయి గ్రామానికి చెందిన శివశంకర్ సుదీర్ఘకాలంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్నారు. ఇటీవల జరిగిన ఒక ప్రమాదంలో గాయపడి మతి చెందారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య వైద్య సిబ్బంది సోమవారం శివశంకర్ కర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని కలిసి మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నుండి సేకరించిన విరాళాలు 1,00016 రూపాయలు మతుడు శివశంకర్ సతీమణి పద్మ వారి కుమారులకు అందజేయడం జరిగిందని డాక్టర్ సుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

4న ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభ : ఎంఎస్పీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

జూన్ 4న హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించే ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జ్ ఇరుగుపైడి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పస్రా గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎంఎస్‌పి అనుబంధ సంఘాల మండల ఇన్చార్జి పేరాల బలరాం అధ్యక్షతన ఎం ఎస్ టి ఎమ్మార్పీఎస్ మండల అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం జరిగింది. ఇరుగుపైడి, ఎం ఎస్ పి ములుగు జిల్లా సీనియర్ నేత మడిపల్లి శ్యాంబాబు హాజరై మాట్లాడారు. ముందుగా ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్దత సాధన కోసం సుదీర్ఘ కాలంగా నడుస్తున్న ఉద్యమం కీలక దశకు చేరుకుందని అన్నారు. కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఆ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తూ తీర్మానం చేయడం, అలాగే కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత పట్ల సానుకూల ప్రకటన చేయడం శుభపరిణామం అన్నారు. ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలోకి వచ్చి రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేశంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి అనుకూలమైన వాతావరణం ఉందని , అందరూ ఏకమై ఉద్యమాన్ని ఉధృతం చేద్దామని అన్నారు. ఇందుకు ఉమ్మడి జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని, జూన్ 4న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియం ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బహిరంగ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కష్ణ మాదిగ పాల్గొంటారని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంఎస్‌పి,ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు తిక్క దుర్గారావు,తోకల రాంబాబు,వసుల భద్రయ్య, ఎనిగందుల మొగిలి, నీలాల మల్లేష్, మునిగాల సాంబయ్య, అనిల్, తిప్పనపల్లి చింటూ,కోతి సుధాకర్, వేల్పుల సందీప్, సుంచు రాజేష్, యాకోబు పాల్గొన్నారు.

4న ఎమ్మార్పీఎస్ మహాసభ : గుగ్గిల్ల సురేష్

నవతెలంగాణ-మంగపేట

జూన్ 4న జరిగే ఎస్సీ వర్గీకరణ మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ గుగ్గిల్ల సురేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని కొమురం బీమ్ విగ్రహం వద్ద మహాసభ కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ సాధన కోసం జూన్ 3 నుండి 12 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 4న వరంగల్ లో జరిగే మహాసభకు పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ములుగు జిల్లా ఇంచార్జి ఇరుగు పైడి మాదిగ మడిపెల్లి శ్యామ్ బాబు, లంజపెల్లి రాము, గుండేటి జంపయ్య, ఎల్లందాసరి దిలీప్, లంజపెల్లి నర్సింహారావు, శ్రీనివాస్, గుండేటి పవన్ కళ్యాణ్, లవయ్య, శ్రీరాములు, కిసరి సారయ్యలు పాల్గొన్నారు

రాష్ట్రపతిని అవమానించిన బీజేపీ : ఏడిఎస్ఎస్

నవతెలంగాణ-మంగపేట

నూతన పార్లమెంట్ భవన ప్రారంభానికి రాష్ట్రపతి ద్రౌపదిముర్మును ఆహ్వానించకుండా ప్రధానమంత్రి ప్రారంభించి రాజ్యాంగాన్ని రాష్ట్రపతిని బీజేపీ అవమానించిందని ఏడిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కమలాపురం మాజీ ఎంపీటీసీ చింత సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని కమలాపురం అంబేద్కర్ సెంటర్ లో బీజేపీ దమననీతిని ఎండగడుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి ధ్వంధ వైఖరిని ప్రదర్శించిందని గిరిజన బిడ్డ రాష్ట్రపతి నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడాన్ని తట్టుకోలేని బిజెపి ప్రధానమంత్రి దేశంలో దళిత, గిరిజనులు ఉన్నత పదవులలో ఉంటే తట్టుకోలేకపోతున్నదని ఆరోపించారు. బిజెపి మత తత్వాన్ని దేశ వ్యాప్తంగా ప్రజలు, పార్టీల నాయకులు నిరసించాలని కోరారు. గులగట్టు విజయరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మంగపేట



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో ఏ. రవీంద్రనాథ్ సోమవారం సందర్శించారు. మహదేవపూర్, బ్రాహ్మణపల్లి ఎలికేశ్వరం, బెగుళూరు గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసినారు. వారి వెంట ఉపాధి హామీ ఏపీవో రమేష్, మహదేవపూర్ పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య తదితరులు ఉన్నారు.